ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

సోమవారం 08, మే 2023 | 16 పేజీలు




2లో...

## ఇక రాజకీయమే చేద్దాం

అభివృద్ధికి కొన్నాళ్ళు విరామమిద్దాం : ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ

నన్ను పిలవకపోయినా వచ్చాను : ఎంపీ నామ అసంతృప్తి



# కొత్త పార్టీ యోచన లేదు

### కేసీఆర్‌ను ఢీకొట్టగలిగే పార్టీతోనే శీనన్న పయనం

తెరచాటు ఒప్పందాలు.. చీకటి చర్చలు శ్రీనన్న నైజం కాదని పొంగులేటి ప్రధాన అనుచరులు, సీనియర్ నేత తుళ్ళూరి బ్రహ్మయ్య అన్నారు. అభిమానులు, అనుచరులనే అధిష్టానంగా భావించే పొంగులేటి వారికి తెలియకుండా ఎటువంటి రాజకీయపరమైన నిర్ణయాలు తీసుకోబోరని స్పష్టం చేశారు. ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కొత్త రాజకీయ పార్టీ పెట్టబోతున్నట్లు వస్తున్న ఊహాగానాల నేపథ్యంలో బ్రహ్మయ్య ప్రభాతవార్తతో మాట్లాడుతూ అవి కేవలం ఊహాగానాలేనని అన్నారు.

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

సర్కార్ వ్యతిరేక ఓటును చెల్లా చెదురు కానివ్వం

అభిమానులే పొంగులేటికి అధిష్టానం

అందరి అభిప్రాయాలు సేకరించాకే నిర్ణయం

ప్రభాతవార్తతో సీనియర్ నేత తుళ్ళూరి బ్రహ్మయ్య

2 లో..





2లో..

# సరిహద్దుల్లో అలజడి

ఎదురుకాల్పుల్లో ఇరువురు మావోయిస్టులు మృతి

చర్ల ఎల్‌వోఎస్ కమాండర్ రాజేష్, దళసభ్యుడు నందాల్‌గా గుర్తింపు

అంతా బూటకమే.. పట్టుకుని కాల్చి చంపారు

ఎన్‌కౌంటర్‌కు బీఆర్ఎస్ నేతలు, ఎస్పీ, సీఐలే బాధ్యత వహించాలి : మావోయిస్టు నేత ఆజాద్


ప్రగతి పథంలో సత్తుపల్లి గ్రామ పంచాయతీలు

వార్త 27వ వార్షికోత్సవం 2023

గత 26 ఏళ్లుగా అక్షర పోరాటం చేస్తూ 27వ వసంతంలోకి అడుగిడుతున్న తెలుగు జాతీయ దినపత్రిక వార్తకు వార్షికోత్సవ శుభాకాంక్షలు...

దొడ్డా. హైమావతి-శంకర్‌రావు
ఎంపిపి, సత్తుపల్లి

| | | | |
|---|---|---|---|
| కూసంపూడి రామారావు<br>జెడ్పీటీసీ, సత్తుపల్లి | చిట్యాల సుబాషిణి<br>ఎంపిడిఓ, సత్తుపల్లి | టి క్రిష్ణ<br>ఎం.పి.ఒ, సత్తుపల్లి | మందపాటి.శ్రీనివాసరెడ్డి<br>సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులు గంగారం |
| పాకాలపాటి.శ్రీనివాసరావు<br>సర్పంచ్ -బేతుపల్లి | ఒగ్గు.విజయలక్ష్మి-శ్రీనివాస రెడ్డి<br>సర్పంచ్ -కొత్తూరు | మందపాటి ముత్తారెడ్డి<br>సర్పంచ్-గౌరిగూడెం | దేశిరెడ్డి రంగారెడ్డి<br>సర్పంచ్-నారాయణపురం |
| తుమ్మూరు సరస్వతి-దామోదర్ రెడ్డి<br>సర్పంచ్ -సదాశివుని పాలెం | దుగ్గిరాల వాణి-రవి<br>సర్పంచ్-పాకలగూడెం | కంచర్ల రమాదేవి-నాగేశ్వరరావు<br>సర్పంచ్- కాకర్లపల్లి | బేతి వెంకట శ్రీనివాసరావు<br>సర్పంచ్-రామ గోవిందాపురం |
| మందడపు నాగవాణి<br>సర్పంచ్-తాళ్ళమడ | వేల్పుల కళావతి<br>సర్పంచ్-రామానగరం | దారావత్ పుల్లమ్మ<br>సర్పంచ్-కిష్టాపురం | మొదుగు నీలిమ<br>సర్పంచ్-తుంబూరు |
| నల్లంటి ఉదయలక్ష్మి<br>సర్పంచ్-సిద్దారం | కారం జయేందర్ రావు<br>సర్పంచ్-బుగ్గపాడు | వడ్డంగి విజయ<br>సర్పంచ్-రేగళ్ళపాడు | పూచి చిలకమ్మ<br>సర్పంచ్-రుద్రాక్షపల్లి |
| ఇరపా లలిత<br>సర్పంచ్-చెరుకుపల్లి | తాటి మోహన్‌రావు<br>సర్పంచ్-యాతాలకుంట | చెట్టుమళ్ళ రేణుక-ఈశ్వర్<br>సర్పంచ్-కిష్టారం | జక్కుల ప్రభాకర్<br>సర్పంచ్-రేజర్ల |

# ఇక రాజకీయమే చేద్దాం..



**ప్రభాతవార్త, రఘునాథపాలెం**

చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఖమ్మం నియోజవకర్గాన్ని అభివృద్ధి చేసుకున్నామని ఇప్పుడు రాజకీయాలు చేయాల్సిన సమయం అసన్నమైందని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. అభివృద్ధికి కొన్నాళ్ళు విరామమిచ్చి ఆరు నెలలు రాజకీయాలు చేద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం జరిగిన రఘునాథపాలెం మండల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. తనను విమర్శిస్తున్న నాయకులు గతంలో ప్రజా ప్రతినిధులుగా ఉన్నారని కానీ ఎక్కడా పట్టుమని పది లక్షల రూపాయల పనికూడా చేయాలేదని విమర్శించారు. గ్రామాలలో పది లక్షల పని జరిగినట్లు ఏ ఒక్క శిలా ఫలకంలో వారి పేర్లున్నా ముక్కు నేలకు రాస్తానని సవాల్ విసిరారు. రాజకీయాల్లోకి వచ్చి నేను సంపాదించింది ఏమీ లేదని పొగుట్టుకున్నదే ఎక్కువని అన్నారు. చరిత్రలో మరువలేని రీతిలో ఖమ్మం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవడం తనకు దక్కిన అపూర్వ అవకాశమన్నారు. రాష్టంలో మూడోసారి సీఎం కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేసి తీరుతారని అడ్డుకోవడం ఎవరి వల్లా కాదని అన్నారు. హైవే రోడ్లకు గుట్ట మట్టిని తరలిస్తున్నా అది మంత్రి అక్రమం అంటూ విమర్శలు చేసే అజ్ఞానులకు ప్రజలే గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న ప్రతి కార్యకర్తకు జీవితాంతం రుణపడి ఉంటానని తన చర్మం వలిచి చెప్పులు కుట్టించినా రుణం తీర్చుకోలేనని అన్నారు.

**నన్ను పిలవకపోయినా వచ్చాను :**

రఘునాథపాలెం ఆత్మీయ సమ్మేళనానికి తనకు ఎటువంటి ఆహ్వానం లేకపోయినా ఆత్మీయులందరినీ కలవడానికి వచ్చానని ఎంపీ నామ నాగేశ్వరరావు అన్నారు. సమ్మేళనానికి తనను ఆహ్వానించలేదన్న అసంతృప్తిని ఆయన నవ్వుతూనే వెళ్ళగక్కారు. అయినా పర్లేదని అందరం కలవడం ఆనందంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌ను గద్దె దించుతామని ప్రకటనలు చేస్తున్న నేతల మొహాలు తెల్లబోయే రోజులు మరెంతో దూరంలో లేవని అన్నారు.

# సరిహద్దుల్లో అలజడి

**చర్ల, మే 07, ప్రభాతవార్త :**

తెలంగాణ – ఛత్తీస్‌ఘడ్ సరిహద్దుల్లో అలజడి నెలకొంది. గత రెండేళ్ళుగా మావోయిస్టులకు పోలీసులకు మధ్య ఎటువంటి అలజడి జరిగిన దాఖలాలు లేవు. దీంతో అంతా ప్రశాంతంగా ఉంది. అనుకున్న ఆదివాసీ పల్లెలు తాజా ఘటనతో మరోమారు ఆందోళన మొదలైంది. అయితే అటు మావోయిస్టులు ఇటు పోలీసులు తాజాగా జరిగిన ఘటనపై విరుద్ధమైన ప్రకటన విడుదల చేయడంతో ప్రజల్లో పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ఎదురుకాల్పులు జరిగాయని పోలీసులు చెప్తుండగా పట్టుకుని కాల్చిచంపారని మావోయిస్టులు ఆరోపిస్తున్నారు. మావోయిస్టులకు పోలీసులకు జరుగుతున్న కోల్డ్‌వార్‌లో దండకారణ్యంలో ఏం జరుగుతుందో అన్న ఆందోళన నెలకొంది.

**–పుట్టపాడులో ఎదురుకాల్పులు**

ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని కిష్టారంపాడు పోలీసు స్టేషన్ పరిధిలోని పుట్టపాడు అటవీ ప్రాంతంలో మావోయిస్టు యాక్షన్ టీం సంచరిస్తున్నారన్న సమాచారం మేరకు గ్రే హౌండ్స్ పోలీసులకు కూంబింగ్ చేపట్టగా పోలీసుల రాకను గమనించిన మావోయిస్టులు ఎత్తైన గుట్ట మీద నుండి పోలీసులపై కాల్పులు జరిపారని, ఈ క్రమంలో ఇరువురి మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయని, ఈ కాల్పుల్లో ఇరువురు మావోయిస్టులు మృతిచెందారని పోలీసులు తెలిపారు. మృతిచెందిన వారిలో మడకం ఎర్రయ్య అలియాస్ రాజేష్ కాగా మరో దళ సభ్యుడు ఉన్నారని తెలిపారు. రాజేష్ ప్రస్తుతం చర్ల ఎల్‌వోఎస్ కమాండర్‌గా పనిచేస్తున్నాడని తెలిపారు. మృతుల వద్ద ఒక ఎస్ఎల్ఆర్‌తో పాటు మరో సింగిల్‌బోర్ తుపాకీ లభ్యమయ్యాయని తెలిపారు. ఇంకా ఎదురుకాల్పులు జరుగుతున్నాయని పోలీసులు మీడియాకు ప్రకటన విడుదల చేశారు. కాగా ఎదురుకాల్పులు జరిగాయని, ఇంకా కాల్పులు జరుగుతున్నాయని కొద్ది గంటల్లోనే మావోయిస్టు నేత ఆజాద్ పేరిట మరో ప్రకటన విడుదలైంది.

**–అంతా బూటకమే**

**–పట్టుకుని కాల్చి చంపారు .. ఆజాద్**

పుట్టపాడు ఎన్‌కౌంటర్ అంతా బూటకమని నిరాయుధుడిని చేసి పట్టుకుని చిత్రహింసలకు గురి చేసి కాల్చి చంపారని, ఇది పోలీసుల పిరికిపంద చర్య అని, ఈ బూటకపు ఎన్‌కౌంటర్ బీఆర్ఎస్ నాయకులు, ఎస్పీ వినీత్, డీఎస్పీ సత్యనారాయణ, సీఐ అశోక్‌లు బాధ్యత వహించాలని మావోయిస్టు భద్రాద్రికొత్తగూడెం జిల్లా – అల్లూరి సీతారామరాజు జిల్లా డివిజన్ కార్యదర్శి ఆజాద్ మరో ప్రకటన విడుదల చేశారు. మడకం ఎర్రాల్ అలియాస్ రాజేష్ పనిమీద పుట్టపాడు గ్రామానికి నందాల్‌తో పాటు వచ్చాడని, వీరు వస్తున్నారని ఓ ద్రోహి పోలీసులకు ఇచ్చిన ముందస్తు సమాచారంతో పోలీసులు ముందుగానే అక్కడకు చేరుకుని ఇరువురిని అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. నిరాయుధులుగా ఉన్న వీరిని చిత్రహింసలకు గురిచేసి హత్య చేసి ఎదురుకాల్పులు జరిగినట్లు కట్టు కథ అల్లారని ఆజాద్ ఆరోపించారు. ఇది నిజమైన ఎన్‌కౌంటర్ కాదని అన్నారు. ముందుగానే తెచ్చిన తుపాకీని అక్కడ పెట్టారని అన్నారు. ఈ బూటకపు ఎన్‌కౌంటర్‌కు తగిన మూల్యం తప్పదని హెచ్చరించారు.

**–రాజేష్ ప్రస్తానం ..**

మడకం ఎర్రాల్ ఆలియాస్ రాజేష్ ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని సుకుమా జిల్లా కంగాల్ గ్రామంలో నిరుపేద ఆదివాసీ కుటుంబంలో పుట్టాడని, ఇతనికి తల్లిదండ్రులు పెట్టిన పేరు ఎర్రాల్ అని తన 19వ ఏటా మావోయిస్టు ఉద్యమం పట్ల ఆకర్షితుడై పార్టీలో చేరాడని, 2016 నుండి 2022 అక్టోబర్ వరకు చర్ల ఎల్‌వోఎస్ సభ్యుడిగా పనిచేశాడని, అనంతరం 2022 అక్టోబర్ నుండి ఎల్‌వోఎస్ కమాండ్‌గా బాధ్యతలు స్వీకరించి పార్టీకి సేవలందిస్తున్నాడని ఆజాద్ తెలిపారు. విప్లవ ఉద్యమంలో అంకితభావంతో పనిచేస్తూ సహచరులతో ప్రజలతో మంచి సంబంధాలు నెలకొల్పాడని, కమ్యూనిస్టు విలువలను పార్టీ క్రమశిక్షణను పాటించే గొప్ప విప్లవకారుడని కామ్రేడ్ రాజేష్ అమర్‌హై .. రాజేష్ ఆశయాలు కొనసాగిస్తామని అన్నారు.

**–మృతదేహాలు భద్రాచలం తరలింపు**

పుట్టపాడు ఎదురుకాల్పుల్లో మృతిచెందిన మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం భద్రాచలం ఏరియా హస్పిటల్‌కు తరలించారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశానికి మీడియా సభ్యులు వెళ్ళేందుకు ప్రయత్నించగా అప్పటికే మృతదేహాల తరలింపు ప్రక్రియ జరిగింది. ఎన్‌కౌంటర్ ఘటనపై అటు మావోయిస్టులు ఇటు పోలీసుల భిన్న కథనాల నేపథ్యంలో అసలేం జరిగిందో అన్న ఆందోళన ఆదివాసీ ప్రజల్లో ఆందోళన నెలకొంది.

**–బీఆర్ఎస్ నేతల్లో గుబులు**

పుట్టపాడు ఎదురుకాల్పుల ఘటన నేపథ్యంలో మావోయిస్టు నేత ఆజాద్ పత్రికలకు విడుదల చేసిన ప్రకటనతో ఏజెన్సీలోని అధికార పార్టీ (బీఆర్ఎస్) నేతల్లో గుబులు పుట్టుకుంది. ఈ బూటకపు ఎన్‌కౌంటర్ అధికార పార్టీ నేతలు బాధ్యత వహించాలని అనడంతో వారిలో ఆందోళన మొదలైంది. ఏజెన్సీ ప్రాంతంలో పోలీసులకు, మావోయిస్టులకు నడుస్తున్న కోల్డ్ వార్ నేపథ్యంలో అధికార పార్టీ నేతలను మావోయిస్టులు టార్గెట్ చేయడం పరిపాటే. మావోయిస్టు హెచ్చరికలు చేసిన కొన్ని సందర్భాల్లో అధికార పార్టీ నేతలను హతమార్చిన ఘటనలు ఉన్నాయి. తాజా ప్రకటన నేపథ్యంలో పోలీసు ఉన్నతాధికారులు అప్రమత్తం అయ్యారు. ఏజెన్సీ ప్రాంతంలోని అధికార పార్టీ నేతలను మావోయిస్టు హిట్ లీస్టులో ఉన్న వారిని పోలీసులు ఇప్పటికే అప్రమత్తం చేశారు. తాజా సంఘటన నేపథ్యంలో ఏజెన్సీ ప్రాంతం వీడి మైదాన ప్రాంతాలకు వెళ్ళి తలదాచుకోవాలని రాత్రి సమయాల్లో ఇంటి వద్ద ఉండవద్దని ఆదేశించినట్లు తెలిసింది.

# కొత్త పార్టీ యోచన లేదు

(మొదటి పేజీ తరువాయి..)

కేసీఆర్‌ను గద్దె దించడమే తమ ఎజెండా అని ఇప్పటికే పొంగులేటి ప్రకటించారని ఈ క్రమంలో కొత్త పార్టీతో సర్కార్ వ్యతిరేక ఓటును చీల్చే చర్యలు తమ పైపు నుండి ఉండబోవని అన్నారు. కొత్త పార్టీ పెట్టాలని కొందరి అభిమానులు కోరుకోవడంలో తప్పు లేదని అయితే ప్రస్తుతం రాష్టంలో అటువంటి అవసరం లేదని అన్నారు. ప్రధాన రాజకీయ పక్షాల నుండి ఆహ్వానాలు అందుతున్నప్పటికీ అనుచరులు, అభిమానుల అభిప్రాయాల సేకరణ కోసమే ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే జిల్లాలో తొమ్మిది నియోజకవర్గాల్లో ఆత్మీయ సమ్మేళనాలు పూర్తవగా, ఈ నెల 14న ఖమ్మం నియోజకవర్గంలో నిర్వహించనున్న ఆత్మీయ సమ్మేళనంలో కూడా అందరి అభిప్రాయాలు తీసుకున్నాకే పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాజకీయంగా ప్రకటన చేస్తారని అన్నారు. నూతన రాజకీయ పార్టీ స్థాపన అన్నది మాత్రం ఊహాగానమేనని స్పష్టం చేశారు.

## షూటింగ్ బాల్ జాతీయస్థాయికి ఎంపికైన కుమార్, అఖిల

**స్టేషన్‌ఘన్‌పూర్, మే7 ప్రభాతవార్త :**

ఈనెల 5న నారాయణపేట జిల్లా మక్తల్‌లో జరిగినటువంటి షూటింగ్ బాల్‌రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభను కనబర్చి జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ మండలం చాగల్లు గ్రామానికిచెందిన అన్నెపుకుమార్, చంద్రుతండాకు చెందిన అఖిల జాతీయస్థాయికి ఎంపిక కావడం జరిగింది. వీరు ఈనెల 25నుంచి 28వరకు ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో జరగ బోయే జాతీయస్థాయిలో పాల్గొంటారు. వీరి ఎంపికపట్ల ఆదివారం షూటింగ్ బాల్ అసోసియేషన్ జనగామ జిల్లా చైర్మన్ ఇనుగాల యుగేందర్‌రెడ్డి, అధ్యక్షులు మంద రమేష్, ఉపాధ్యక్షులు పురామని రజాక్ యాదవ్, బొజ్జపల్లి సుభాష్, భూక్య సుధాకర్‌నాయక్‌లు వీరిని అభినందించారు.

## నేటి ప్రజావాణి రద్దు

### జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ఈనెల 8న (సోమవారం) ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటల నష్టం, ధాన్యం, మక్కల కొనుగోలు కేంద్రాల నిర్వహణ నిమిత్తం జిల్లా అధికారులను మండలాలకు ప్రత్యేక అధికారులుగా నియమించి పంటలు, ఆస్తి, పశువుల ప్రాణనష్టం అంచనా వేయడానికి సర్వే నిర్వహించడంకోసం అధికారులను నియమించబడిన నేపథ్యంలో ఈనెల 8న(సోమవారం) జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రజలందరూ గమనించి సోమవారం కలెక్టర్ కార్యాలయంకు రావద్దని విజ్ఞప్తి చేశారు.

## కేంద్ర ప్రభుత్వాన్ని పారదోలి దేశాన్ని కాపాడుకుందాం

### సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సుధాకర్‌రెడ్డి

**మరిపెడ, మే7, ప్రభాతవార్త**

భారతదేశ రాజ్యాంగ మూల సూత్రాలకు విఘాతం కలిగిస్తున్న ప్రధాని నరేంద్రమోడి పరిపాలనను అంతమొందించి దేశాన్ని కాపాడేసమయం ఆసన్నమైందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం మున్సిపాలిటి కేంద్రంలోని సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు బిజెపి హటావో.. దేశ్‌కో బచావో.. కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రం నిత్యవసర సరకుల ధరలు విపరీతంగా పెంచి సామాన్యుడికి అందని ద్రాక్షలా మిగిల్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సంపదను అంబాని, అదానిలకు దోచిపెడుతున్నాడని, సమైక్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగానికి పాల్పడుతూ మోడీ గీతలు చెల్లిపోయే రోజులు దగ్గరపడ్డాయన్నారు.

## దేవాలయాల అభివృద్ధికి ముఖ్యమంత్రి పెద్దపీట : ఎంపి కవిత

**నెల్లికుదురు, మే 7, ప్రభాతవార్త**

తెలంగాణలో దేవాలయాల అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీఠ వేస్తున్నారని మహబాద్ ఎంపి మాలోతు కవిత అన్నారు. ఆదివారం మండలంలోని నర్సింహులగూడెం గ్రామ శివారు కోరగుట్టపై స్వయంభూవుగా వెలిసిన శ్రీలక్ష్మీనర్సింహస్వామి కళ్యాణంను దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపి కవిత కళ్యాణ కార్యక్రమంలో పాల్గొని వేదపండితులు అందించే భగంతుని అశీర్వాదాలు, తీర్ధప్రసాదాలను స్వీకరించారు.అనంతరం కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నధాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ ఎల్తూరి ఉప్పలయ్య,ఎంపిటీసి వేశాల క్రిష్టయ్య,పిఏసిఎస్ డైరెక్టర్ తండ నర్సయ్య, దేవస్థాన చైర్మెన్ మద్దినేని శ్రీను పాల్గొన్నారు.

# తూటికుంట్ల హత్యకేసులో వీడిన మిస్టరీ

-అక్రమసంబంధంతో భర్తను కడతేర్చిన భార్య,ప్రియుడు-నిందితులను కోర్టులో హాజరుపర్చిన పోలీసులు

మధిర(బోనకల్),మే7(ప్రభాతవార్త)

మధిర పోలీస్‌సర్కిల్ పరిధిలోని బోనకల్ మండలం తూటికుంట్ల గ్రామానికి చెందిన గుమ్మనాగరాజు(30) హత్యకేసు మిస్టరీ వీడింది. 2022 అక్టోబర్‌లో జరిగిన ఈకేసుకు సంబంధించి మధిర సిఐ ఒడ్డేపల్లి మురళి వెల్లడించిన సమాచారం మేరకు, మృతుడు గ్రామపంచాయితీ గుమస్తాగా పనిచేస్తుండేవాడు. ఇతని భార్య ఉమశ్రీ గ్రామానికి చెందిన ఊటుకూరి రాంబాబు(25) అనే యువకునితో అక్రమసంబంధాన్ని నెరుపుతున్నది. ఈవిషయాన్ని గుర్తించిన మృతుడు భార్యను నిలదీయడం, వీరిమధ్య ఘర్షణలు జరుగడంతో అక్రమ సంబంధాన్ని కొనసాగింపుకు సిద్ధమైన ఉమ, ప్రియుడు రాంబాబుతో వీరిరువురి మధ్యలో అడ్డుగా ఉన్నాడన్న తలంపుతో అడ్డుతొలగించుకునేందుకు సిద్ధమయ్యారు. రోజులాగే హత్యజరిగిన నాటిరాత్రి పనికిపోయి ఇంటికి వచ్చిన మృతుడికి అలసటగా ఉన్నదంటూ ఆయన తెప్పుకున్న మద్యంలో ప్రియుడి ద్వారా ముందుగానే తెచ్చి ఉంచిన పురుగుమందు కలిపి భార్య ఉమ తాగించింది. కొద్దిసేపటికే అతని నోటినుండి నురగరావడంతో ఏమి తెలియనట్లుగా గ్రామానికి చెందిన గ్రామీణవైద్యున్ని పిలిపించి చూపించింది భార్య ఉమ. సదరు ఆర్ఎంపి తక్షణమే





మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించాలని సిఫార్సు చేయడంతో ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో నాగరాజు మృతిచెందాడు. కాగా అనుమానాస్పద మృతిగా కేసునమోదుచేసి దర్యాప్తు చేసిన పోలీసులు పోస్ట్‌మార్టం అనంతరం అతని అవసరమైన పరిక్షల నిమిత్తం ఫోరెన్సిక్‌ల్యాబ్‌కు పంపగా, పోలీసుల అనుమానం నిజమైంది. మృతునికి కావాలనే విషం తాగించి హత్యచేసారన్న విషయాన్ని గుర్తించారు. ఇదిలా ఉండగా, పోలీసుల అనుమానాలను నిజం చేస్తూ మృతుని భార్య ఉమ, ప్రియుడు రాంబాబుతో కలిసి సంఘటన జరిగిన నెలరోజుల తరువాత గ్రామాన్ని వీడి వెళ్ళిపోయారు. ఫోరెన్సిక్ నివేదకల ఆధారంగా భార్యఅమె ప్రియుడి కోసం వేట కొనసాగించిన పోలీసులు ఎట్టకేలకు ప్రత్యేకసాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా వీరి ఆచూకీని తెలుసుకుని శనివారం అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో విచారణ నిర్వహించడంతో తాము చేసిన నేరాన్ని అంగీకరించినట్లు సిఐ మురళి వెల్లడించారు. నిందితులిరువురిని కోర్టు ఎదుట హాజరుపరిచి రిమాండ్‌కు తరలించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈకేసును బోనకల్ ఎస్ఐ కవిత నమోదుచేయగా, సిఐ ఒడ్డేపల్లిమురళి దర్యాప్తు చేసారు.

# చట్ట సభల్లో కమ్యూనిస్టులను గెలిపించాలి

-శ్రమకు తగ్గ ఫలితం రానప్పుడే పోరాటాలే శరణ్యం-ప్రభుత్వాలను ప్రశ్నించేది కమ్యూనిస్టులే

సిపిఐ జాతీయ నాయకులు చాడ వెంకట్ రెడ్డి

ఎల్కతుర్తి (ప్రభాతవార్త) మే 07:

చట్ట సభల్లోకి కమ్యూనిస్టులను పంపినప్పుడే ప్రభుత్వాను ప్రశ్నించి ప్రజా సమస్యలపై పోరాడుతారని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుకలు చట్టసభల్లో లేనప్పుడే దేశ భవిశ్యత్తు రాష్ట్ర భవిశ్యత్తు అంధాకారం అవుతుందని అన్నారు. ప్రజా సమస్యలపై పోరాటాలు చేయడానికి కమ్యూనిష్టులు ముందంజలో ఉంటారని కేసులకు జైళ్లకు పోరాటాలకు వెనకాడరని అన్నారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగాల్లో బ్యాంకింగ్, ఎల్ఐసి రవాణా జాతీయకరణ చేయడంలో కమ్యూనిష్టులు



ఉద్యమాలు చేశారని అన్నారు. ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ ప్రజలను శక్తిహీనులను చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి ఆధార్ శ్రీనివాస్, మండల కార్యదర్శి ఉట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, మర్రి శ్రీనివాస్, వెంకటరమణ, రాజ్‌కుమార్, మంచాల రమాదేవి, సంతోష్, తిరుపతి, కంచర్ల సదానందం, నిమ్మల మనోహర్, తండయ్య, రాజనర్సు, భాస్కర్ రెడ్డి, తిరుమల, స్వప్న, లలిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరికి గోల్డెన్ అవర్‌పై అవగాహన అవసరం

ఎడ్యుకేషన్ కేయూ, మే7 (ప్రభాతవార్త) :

సమాజంలోని ప్రతీ ఒక్కరికి గోల్డెన్ అవర్‌పై అవగాహన అవసరం అని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ అధ్యక్షులు డాక్టర్ వద్దిరాజులు రాకేష్ అన్నారు. వాసవి కేసీజీఎఫ్ డాక్టర్స్ వరంగల్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్, వరంగల్ అనస్తీషియా బ్రాంచ్ సంయుక్తంగా వాసవి కేసీజీఎఫ్ డాక్టర్స్ వరంగల్ అధ్యక్షులు డా.సోమశ్రీధర్ అధ్యక్షతన వరంగల్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్‌లో నిర్వహించిన గుండె పునరుజ్జీవనం(సీపీఆర్)పై అవగాహన కల్పించారు. ఈ అవగాహనలో ఈమధ్యకాలంలో గుండెపోటు మరణాలు పెరిగిన నేపథ్యంలో ప్రతీ ఒక్కరిపై సీపీఆర్‌పై అవగాహన అవసరం అని, ఒక అత్యవసర శిక్షణ కేవలం వైద్యసిబ్బందితోపాటు ప్రతీ ఒక్కరికి దీనిపై అవగాహన ఉంటే మరణాలు రేటు తగ్గుతుందన్నారు. విశిష్ట అతిథిగా హాజరైన వాసవి క్లబ్ వరంగల్ జిల్లా గవర్నర్ రవ్వా గీత మాట్లాడుతూ ఆపద సమయంలో కుటుంబ సభ్యులు,




తోటి ఉద్యోగులు, తోటి ప్రయాణీకులు సీపీఆర్ గురించి తెలుసుకుంటు ప్రాణాలను కాపాడగలిగిన వారం అవుతామన్నారు. కోవిడ్ అనంతరం గుండెసంబంధిత మరణాలు పెరిగాయన్నారు. ఈ శిక్షణకు హాజరైన వారిని అభినందించారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్లను ప్రధానం చేశారు.

## నేరాలు-దారుణాలు


### డా.కన్నెగంటికి మాతృవియోగం

మధిర,మే7(ప్రభాతవార్త)



ఖమ్మం పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యుడు కన్నెగంటిశివరామకృష్ణ తల్లి ఆదెమ్మ(76) ఆదివారం వారి స్వగ్రామం మధిర మున్సిపాలిటీ పరిధిలోని అంబారుపేటలో తుదిశ్వాసవిడిచారు. ఈమె ఇటీవలి కొంత అస్వస్థతకు గురైనట్లు తెలిసింది. ఈమె మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న మధిర పట్టణానికి చెందిన వైద్యులు,పట్టణ ప్రముఖులు ఆమె పార్థీవదేహాన్నిసందర్శించి నివాళులర్పించారు. డా.శివరామకృష్ణకు, కుటుంబసభ్యులకు సంతాపాన్ని ప్రకటించారు.

### రవి నివాసంలో చోరీకి పాల్పడ్డ దొంగలు



వైరా, మే07,(ప్రభాతవార్త):

వైరా మున్సిపాలిటీ సుందరయ్యనగర్‌లో బేకరీ వ్యాపారి వజినేపల్లి రవి నివాసంలో అర్ధరాత్రి కిటికీ సువ్వలు తొలగించి దొంగలుచోరీకి పాల్పడ్డారు. వైరా పట్టణానికి చెందిన బేకరీ వ్యాపారి వజినేపల్లి రవి ఇంటికి తాళాలు వేసి తన కుటుంబ సభ్యులతో తిరుపతి వెంకటేశ్వరస్వామి దర్శనానికి వెళ్లారు. ఇంటికి తాళాలు వేసిన నివాసాలను ఎంచుకున్న దొంగలు అర్ధరాత్రి సమయంలో ఇంట్లో ఉన్న సిసి కెమెరా వైర్లను కత్తిరించి ఇంటికి కిటికీలు తొలగించి దొంగలు చోరీకి పాల్పడ్డారు. ఇంట్లో ఉన్న టివి, పలు వస్తువులను వరండాలో ఉన్న స్కూటీని దొంగలు ఎత్తుకెళ్లారు. ఉదయం ఇంటి ప్రక్కన రవి అన్న ఇంటి పరిసరాలను పరిశీలించగా అర్ధరాత్రి దొంగతనం జరిగిందని తెలుసుకొని స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేశారు.

### 12వ వార్డులో చోరీకి పాల్పడ్డ దొంగలు



వైరా, మే07,(ప్రభాతవార్త):

వైరా మున్సిపాలిటీ 12వ వార్డులో నాళ్ళ శ్రీకాంత్ నివాసంలో దొంగలు చోరీకి పాల్పడ్డారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో చోరీ చేశారు. మూడు తులాలబంగారం, రూ.50వేల నగదు, పలు వస్తువులను చోరీ చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

### బిఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మకండి

నర్సంపేట, మే 7, ప్రభాతవార్త

కుల సంఘ ఆత్మభవనాల నిర్మాణంలో బిఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మి పట్టణ ప్రజలు మోసపోకూడదని కాంగ్రెస్ నాయకులు స్థానిక సొసైటి మాజీ వైస్ చైర్మన్ పాలాయి రవికుమార్ అన్నారు. ఆదివారం ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికలలో ఓట్లు దండుకోవడానికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పట్టణంలో ఉన్న అన్ని కుల సంఘాలకు ఆత్మ భవనాలు నిర్మిస్తానని చెప్పి మాయమాటలు చెప్పి ఓట్లు దండుకొని గెలిచాడని కాంగ్రెస్ నాయకులు కోర్టులో కేసులు వేయడం వల్లనే భవనాలు ఆగాయని టిఆర్ఎస్ నాయకులు అబద్ధపు ప్రచారం చేస్తున్నారన్నారు. కుల భవనాల నిర్మాణానికి సంబంధించిన స్థలాలు మున్సిపాలిటి ఆధీనంలోకి పోకూడదని భవిష్యత్‌లో భవనాలు నిర్మిస్తే మున్సిపాలిటి ఆదిపత్యం ఉండకూడదనే అంశంపై కోర్టుకు వెళ్లారే తప్పా భవనాల నిర్మాణం ఆపాలని కాంగ్రెస్ ఎనాడు చెప్పలేదన్నారు. ఇప్పుడు మళ్లీ ఓట్లు వస్తున్నాయని, ప్రజల ముందుకు ఏం మొకం పెట్టుకొని పోయి ఓట్లు అడగాలనే ఉద్దేశంతో మళ్లీ కుల భవనాలు నిర్మిస్తామని చెబుతూ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారన్నారు. మున్సిపాలిటి అధికారుల ఎలాంటి శరతులు లేకుండా భవనాలు నిర్మిస్తే కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి అభ్యంతరం లేదని అన్నారు.

# అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో ఉద్యమించాలి

**-టీఏజీఎస్ రాష్ట్ర అధ్యక్షులు**

**మిడియం బాబురావు**



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:

భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఉన్న మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద ఆదివారం అల్లూరి సీతారామరాజు 99వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి మాజీ ఎంపీ, టీఏజీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మీడియం బాబురావు, ఘంటం దొర విగ్రహానికి టీఏజీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య, మల్లు దొర విగ్రహానికి పాయం రవివర్మ పూలమాల వేసి నివాళులర్పించారు. సభ అధ్యక్షులు భద్రాచలం పట్టణ అధ్యక్షులు సోయం జోగారావు అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎంపీ మీడియం బాబురావు మాట్లాడుతూ.. మన్యం వీరుడు అల్లూరి సీతరామరాజు స్వతంత్ర సమరయోధుడు, ఆనాటి బ్రిటిష్ పాలకులను, తెల్లదొరలను తరిమి కొట్టిన, బ్రిటిష్ వాళ్ళ గుండెల్లోకి దూసుకొని వెళ్ళిన విప్లవ బాణం అల్లూరి సీతారామరాజు అని, వారి యొక్క స్ఫూర్తితో భవిష్యత్తు పోరాటాలకు ఆదివాసీలు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సున్నం గంగా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గడ్డం స్వామి, పీఏజీఎస్ టౌన్ కార్యదర్శి కుంజా శ్రీను, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సంద్ర భూపేందర్, సిఐటియు నాయకులు నకరికంటి నాగరాజు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్గలయ్య గుట్టపై బయటపడిన జైన క్షేత్రాలు, పాలరాతి శిల్పాలు

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



హనుమకొండ జిల్లా కేంద్రంలో ఉన్న ప్రసిద్ధ అగ్గలయ్య గుట్టపై రెండు జైన మందిరాలను, పాలరాతి ముక్కలను గుర్తించినట్లు ఔత్సాహిక పురావస్తు చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్‌రెడ్డి తెలిపారు. పరిశోదకుడు గతంల అగ్గలయ్య అనే వైద్యుడు ఆయుర్వేద వైద్యానికి ఉపయోగించిన రోళ్లను గుర్తించాడు. వాటి పక్కన గంటు గంటు చిత్రంగా ఉన్న గోకర్ణం అనే పాత్రను గుర్తించాడు ఇక్కడే. ఆయుర్వేద వైద్యం తయారీలో భాగంగా ఆకులు నూరడానికి ఉపయోగించిన రాతి పనిముట్టు యొక్క కొంత భాగం లభించిందన్నారు. ఈ సారి శాంతి నాధుని శిల్పం సమీపంలో మరొక ముక్కను సేకరించాడు. గుట్టపై శాంతి నాధుని శిల్పం



నుండి ముందుకు వెళ్లే తోవలో గుట్టకి తొలిచిన మెట్ల మార్గం వస్తుంది. ఈ మెట్టకు వరుసగా ఎగుడు దిగుడుగా ఉన్న సోపాన క్రమం, వరాహం, కీర్తి ముఖం, వరాహం, రెండు ఎనుగులు గుంటు చిత్రంగా గీయబడి ఉన్నాయి. వీటికి పక్కన రెండు వరసల్లో చిన్న చిన్న కప్ మార్క్స్ తొలిచి ఉన్నాయి. వీటికి పై భాగంలో 9 కప్ మార్క్స్ చొప్పున ముడు వరుసల్లో ఉన్నాయి. ఈ మెట్ల మార్గం గుట్టపై ఉన్న మొదటి జైన మందిరానికి దారి తీస్తుంది. పూకి చూడటానికి మొరం గడ్డం వల్ల కనిపిస్తుంది. ఈ నిర్మాణానికి గుట్ట చివరి అంచుల్లో పెద్ద పెద్ద బండలను వృత్తాకారంగా అమర్చారు. వీటిపై నిర్మాణం మరో వరుస రాళ్ల నిర్మాణము మళ్లీ ఇటుకల నిర్మాణం, ఇలా దశలుగా ఉంది. పైకి చేరే కొలది బోర్లించిన కుండెన వలే కనిపిస్తుంది. 18 సెంటీమీటర్ల వెడల్పు ఉన్న ఈ ఇటుకల పొడవు తెలుసుకోవాల్సి ఉంది. ఈ నిర్మాణంపై పాలరాతి ముక్కలు లభించడంతో ఇక్కడ పాలరాతితో చెక్కిన జైన శిల్పాలు గాని జైన మందిరం కానీ ఉండవచ్చును మరొక ఇటుకల నిర్మాణం గుట్ట పూర్తి ఉపరితలంపై భద్రకాళి చెరువు దిశగా కనిపిస్తుంది.



ఇక్కడి కోట గోడ పక్కన మెత్తటిపాటి మట్టి కనిపిస్తుంది. వర్షానికి పర్తిగా కొట్టుకు పోయి ఆధారాలు కనిపించకుండా పోతున్నాయి. బహుశ ఇక్కడ పూల మొక్కలు కూరగాయల మొక్కలు నాటి ఉండవచ్చు. ఇక్కల లభించిన కుండ పెంకులను బట్టి చూస్తే మట్టితో నిర్మించిన ఆవాసాలు ఉండవచ్చు. జనగామ జిల్లాలోని జాఫర్ఘడ్ గుట్టపై ఇలాండి కుండ పెంకులతో కూడిన ఎత్తయిన మట్టి గడ్డ ఉంఇ. ఇక్కడే కొన్ని కోడిద్దు ఆకారంతో ఉన్న బద్దులు కనిపించాయి. ఇవి నాలిగించుల లోతు నాలుగించుల వెడల్పు కంటే ఎక్కువగా ఉండవు. సమాంతరం పరిచిన పచ్చి ఇసుక నుండి కొబ్బరి చిప్పతో ఇసుక తీసినట్లుగా పక్క పక్కనే ఉన్నాయి. ఇలాంటివే పద్మాక్షి గుట్టపైన, జనాగామ జిల్లాలోని నిడిగొండ గుట్ట, సిద్దెంకి గుట్ట, సూర్యాపేటజిల్లా జలాల్పురం గుట్ట భువనగిరిగుట్ట అడుగు భాగానా కూడా పరిశోధనలో గుర్తించారు. ఈ బద్దులు రోల్లు, రాతి పనిముట్లు నూరుకునే గ్రూప్స్‌కి కప్ మార్క్‌కి భిన్నంగా ఉండటం గమనార్హనం స్థానికులు కొందరు గుర్రపు డెక్కలు అచ్చులు అని కూడా అంటారు.



**పురావత్తు శాఖ తవ్వకాలు జరపాలి....**

మహబూబ్‌నగర్ జిల్లాలోని గొల్లత్త గుడి ఒక్కటే ఇప్పటి వరకు నిలిచి ఉన్న ఏకైక జైన మందిరం. ఇప్పుడు అగ్గలయ్య గుపనంపపై ఉన్న మొరం గడ్డపై పురావస్తు శాఖ తవ్వకాలు చేపడితే ఇటుకల నిర్మాణంతో ఉన్న జైన మందిరము బయటపడే అవకాశం ఉంది. నాతో పాటు ఈ పరిశోధనలో చొల్లేటి శ్రీనివాస్, అగ్గలయ్య ట్రస్ట్ సభ్యుడు వెంకటేష్ పాల్గొన్నారు.

## బీఎస్పీ సభకు తరలివెళ్ళిన కార్యకర్తలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లో జరిగే భారీ బహిరంగ సభకు దుమ్ముగూడెం మండలం నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు తరలివెళ్ళారు. ఆ పార్టీ మండల అద్యక్షుడు కంచర్ల సింహాద్రి ఆధ్వర్యంలో బహుజన సమాజ్ పార్టీ నిర్వహించే సభకు వాహనాల ద్వారా తరలివెళ్ళారు. ఆ పార్టీ జాతీయ అధ్యక్షురాలు, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కుమారి మాయవతి భారీ బహిరంగ సభలో పాల్గొని తెలంగాణ ప్రజలకు సందేశం ఇవ్వనున్నారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు సింహాద్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకుడు సోందె వీర్రాజు, బీ.విజయ్, చిట్టి బాబు, అరుణ, ధనలక్ష్మి, లావణ్య, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేసినవారందరికి ధన్యవాదాలు

**-మాజీ ఎంపీ మిడియం బాబురావు**

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:



మే 3 నుండి 6 వరకు జరిగిన తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర 3వ మహాసభలు జయప్రదంగా ముగిశాయని సంఘం రాష్ట్ర అధ్యక్షులు మీడియం బాబురావు అన్నారు. సహకరించిన ప్రజలకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మే 3,4 తేదీలలో జరిగిన ఆదివాసీ గిరిజన సాంస్కృతిక ఉత్సవాలు ఆదివాసీ గిరిజనుల, సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింభాయని అన్నారు. మహాసభ జయప్రదం కోసం ఏర్పాటు చేసిన కమిటీల కృషి అభీనందనీయమని అన్నారు. మహాసభలో చర్చించిన గిరిజన సమస్యలపై భద్రాద్రి కేంద్రంగా రానున్న కాలంలో గిరిజన ఉద్యమాలు నిర్వహించాలని నిర్ణయించినట్టు ఆయన తెలిపారు. గిరిజనుల సాగులో ఉన్న పోడు భూములకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా హక్కు పత్రాలు ఇవ్వాలని లేకుంటే పోడు పోరు తప్పదని అన్నారు. మూడవ మహాసభలో ఎన్నికైన నూతన రాష్ట్ర కమిటీ పటిష్టమైన గిరిజన ఉద్యమాన్ని నిర్మాణాత్మకంగా సాధిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య, ఉపాధ్యక్షురాలు సున్నం గంగా, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సోయం జోగారావు, కుంజా శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## గోదావరిలో స్నానానికి వెళ్ళి యువకుడు మృతి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భద్రాచలం గోదావరి స్నానఘట్టాల వద్ద స్నానానికి వెళ్ళిన గుగులోత్ మనోహర్ (17) గోదావరిలో పడి మృతిచెందాడు. విహారయాత్రకు వెళ్ళి గోదావరిలో స్నానం చేస్తున్న క్రమంలో లోతు తెలియక మునిగిపోయినట్లు సమాచారం. కాగా విషయం తెలుసుకున్న తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడిది ఖమ్మం జిల్లా రఘునాథపురం గట్టికుంట గ్రామం.

# 'ప్రియాంక' యువ సంఘర్షణ సభను విజయవంతం చేయండి

## -కాంగ్రెస్ నాయకుల పిలుపు



మధిరటౌన్,మే7(ప్రభాతవార్త

సోమవారం హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో టిపిసిసి ఆధ్వర్యంలో నిర్వహించనున్న యువసంఘర్షణ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్‌పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని ఆపార్టీ కార్యాలయం కేశవ్‌భవన్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో మండల కమిటి అధ్యక్షుడు సూరంశెట్టికిశోర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జాతీయముఖ్యనాయకురాలు ప్రియాంకగాంధి హాజరుకానున్న ఈసభలో రాష్ట్రంలోని యువతకు కాంగ్రెస్‌పార్టీ నిరుద్యోగ డిక్లరేషన్‌తో భరోసా కల్పించనున్నదన్నారు. రాష్ట్రప్రభుత్వం నిరుద్యోగులు విద్యార్థుల పట్ల తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నదని,తద్వారా గడిచిన 9ఏళ్ళ కాలంలో ప్రభుత్వ కొలువులకోసం ఎంతో మంది యువకులు ఎదురుచూపులు ఎండమావులుగానే మారాయన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం,రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక పాలనలపై దేశవ్యాప్తంగా ప్రజలను ఐక్యం చేసేందుకు ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహూల్‌గాంధీ హాత్‌సేహాత్‌జోడో యాత్రను నిర్వహించడంతో పాటు కాంగ్రెస్‌పార్టీ ద్వారానే ప్రజలకు మేలు జరుగుతుందన్న నమ్మకాన్ని కల్పించడం జరిగిందన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో రైతుడిక్లరేషన్‌ను ప్రకటించిన కాంగ్రెస్‌పార్టీ నేడు జరుగబోయే యువసభ ద్వారా యూత్‌డిక్లరేషన్‌ను ప్రకటించనున్నదన్నారు. ఈసభకు నియోజకవర్గ పరిదిలోని యువత, నిరుద్యోగులు రాజకీయాలకు అతీతంగా పెద్దఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో నాయకులు చావావేణు, వి ం ం ా ్య ల ం ్ వ ం ణ , బాలరాజు, జహంగీర్, ఆదిమూలంశ్రీను, చక్రి, కర్నాటిరామారావు, బిట్ర ఉద్దండయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

ప్రియాంకసభను జయప్రదం చేయండి-జవ్వాజి : కాంగ్రెస్‌పార్టీ ముఖ్యనాయకురాలు ప్రియాంకగాంధి హాజరుకానున్న యువసంఘర్షణ సభకు భారీ ఎత్తున్న యువత,నిరుద్యోగులు హాజరై విజయవంతం చేయాలని సీనియర్ కాంగ్రెస్‌నాయకుడు మాజీ మండల అధ్యక్షుడు జవ్వాజిఅనందరావు కోరారు. రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంతో పేద,బడుగు,బలహీన వర్గాల ప్రజలతో పాటు యువత,నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు.




## ఓరుగల్లు భద్రకాళి చెరువును ప్రక్షాళన చేయాలి

గుర్రపు డెక్కతో మురికి నీరుతో వెదజల్లుతున్న ధుర్గందం

విహార యాత్రలకు పర్యాటకులకు ధుర్వాసనతో ఇబ్బందులు

సామాజిక న్యాయవేదిక జిల్లా ప్రదాన కార్యదర్శి అచ్చ వినోద్ కుమార్



**వరంగల్ ప్రభాతవార్త మే 07:**

ఓరుగల్లు జిల్లాకే తలమానికం అయిన శ్రీ వరంగల్ భద్రకాళి చెరువును ప్రక్షాళన చేయాలని సామాజిక న్యాయవేదిక వరంగల్ జిల్లా ప్రదాన కార్యదర్శి అచ్చ వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం పలువురు సామాజిక కార్యకర్తలతో కలిసి శ్రీ భద్రకాళి చెరువును పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీ భద్రకాళి చెరువు గుర్రపు డెక్కలతో మురికి కలుషిత నీరుతో నిండిపోయి దుర్వాసన వెదజల్లుతుందని అన్నారు. ఆలయానికి ఇతర రాష్ట్రాలతో పాటు తెలంగాణ నలుమూలల నుండి దైవ దర్శనానికి వచ్చి మొక్కులు చెల్లించు కుంటారని ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి వచ్చిన భక్తులు సాయంకాలం సేద తీన్చుకుంటారని అన్నారు. పరపతి సంఘాల తరుపున ప్రజలు, పాఠశాలల తరుపున విధ్యార్థులు, సెలవు దినాల్లో కుటుంబాలతో విహార యాత్రలకు వస్తారని అన్నారు. అలాంటి భద్రకాళి చెరువుపై అధికారులకు, పాలకులకు ప్రజాప్రతినిధులకు పట్టింపు లేకుండా పోయిందని అన్నారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాజకాయ నాయకులు వాణిజ్య వ్యాపార వేత్తలు ప్రముఖులు సినీరంగాల వారు సెలబ్రెటీలు నిత్యం ధర్శనానికి వస్తారని అన్నారు. ఎండోమెంటల్ అధికారులు ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి చెరువును ప్రక్షాళన చేసి గుర్రపు డెక్కను తొలగించాలని మురికి కలుషిత నీరు రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

## రాగూర్ ప్రతాప్ సింగ్ మరణం తీరని లోటు

టిడిపి రాష్ట్ర నాయకుటు చిలువేరు రవిందర్



**వరంగల్ ప్రభాతవార్త మే 07:**

వరంగల్ తూర్పు నియోజకర్గం తెలుగుదేశం సీనియర్ నాయకులు ఠాగూర్ గణేశ్ సింగ్ సోదరుడు ఠాగూర్ ప్రతాప్ సింగ్ మృతి చెందడం వారి కుటుంబానికి తీరని లోటని టిడిపి రాష్ట్ర నాయకుటు చిలువేరు రవిందర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆదివారం ఠాగూర్ ప్రతాప్ సింగ్ పార్థివ దేహానికి తూర్పు టిడిపి శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంధర్బంగా రవిందర్ మాట్లాడుతూ ఠాగూర్ గణేశ్ సింగ్‌తో పాటు వారి కుటుంబ సభ్యులు మూడు దశాభ్దాలుగా టిడిపి అభివృద్ధికి ఎన్నోసేవలు చేశారని అన్నారు. అనంతరవ వారి కుటుంబానికి తూర్పు టిడిపి తరుపున ప్రగాడ సంతాంపం తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు టిడిపి నాయకులు బజ్జూరి వీరేశం, తౌటం సంపత్ కుమార్, కంద్రాతి రాజు తదితరులు పాల్గొన్నారు.

## దామెర మైబు అశోక్ కుటుంబానికి అండగా బిజెపి ఉంటుంది



ఎస్సీ మోర్చా నాయకులు మార్టిన్ లూథర్

**వరంగల్ ప్రభాతవార్త మే 07:**

గ్రేటర్ వరంగల్ 13వడివిజన్ కార్పోరేటర్ సురేష్ జోషి అరాచకం నుండి దామెర మైబు అశోక్ కుటుంబానికి అండగా బిజపి ఉంటుందని ఎస్సీ మోర్చా నాయకులు మార్టిన్ లూథర్ అన్నారు. మైబుకు ఉన్న గుడిసెను ఆక్రమించి బిఆర్ఎస్ గద్దెను నిర్మించడంపై ఆదివారం ఎస్సీ మోర్చా నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లో 15సంవతసరాలుగా గుడిసె వేసుకుని తన కుటుంబం ముగ్గురు పిల్లలతో ఉంటున్నాడని అన్నారు. వారు లేని క్రమంలో రేకుల షెడ్డును తొలగించి బిఆర్ఎస్ గద్దె నిర్మించడంపై అగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఆవిర్బవంచిన తర్వాత సామాన్యుల బతుకులు మారుతాయని అనుకుంటే ఉన్న గూడు కోల్పోవల్సి వచ్చిందని ఆవేధన వ్యక్తం చేశారు. మైబు కుటుంబం రోడ్డుమీద పడడానికి కారణం అయిన కార్పొరేటర్, డివిజన్ అధ్యక్షులు కంచె రాజుపై భూకబ్జాకేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదాసు రాజు, 13వ డివిజన్ అధ్యక్షులు జన్ను సుభ్రహ్మణ్యం, 18వ డివిజన్ అధ్యక్షులు బొడ్డు రాకేశ్, 26వ డివిజన్ ఎస్సీ మోర్చా అధ్యక్షులు ప్రవీణ్, మహిళా నాయకురాలు సరస్వతి, అనిత, దేవిక, పొనుగోటి జక్కన్న, శర్మ, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా బిజెపి ఉంటుంది

రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సంజయ్



**ఎల్కతుర్తి ప్రభాతవార్త మే 07:**

పార్టీ కార్యకర్తలకు వారి కుటుంబాలకు అన్ని రకాలుగా అండగా బిజెపి ఉంటుందని రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కరాంనగర్ ఎంపి బండి సంజయ్ అన్నారు. ఇటీవల మండల కేంద్రంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ధళిత మోర్చా మండల అధ్యక్షులు గాజుల ఐలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బండి సంజయ్ వారి నలుగురు పిల్లలకు యాభైవేల రూపాయల నగదు బిజెపి మండల నాయకుల ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కుడితాడి చిరంజీవి, మండల పార్టీ నాయకులు ఆడెపు శ్రీవర్ధన్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కోరె కార్తీక్, ఉపాధ్యాక్షులు పల్లెపాటి మధుకర్, వీరమల్ల కృష్ణారెడ్డి, వెంకటేశ్ యాదవ్, కుటుంబ సభ్యులు ఉన్నారు.

## తెలంగాణ భరోసా బహిరంగ సభకు భారీగా బిఎస్పీ శ్రేణులు



**హసన్‌పర్తి ప్రభాతవార్త మే 07:**

బహుజన్ సమాజ్ పార్టీ ఆద్వర్యంలో హైద్రాబాద్‌లో నిర్వహించిన తెలంగాణ భరోసా బహిరంగ సభకు వర్ధన్నపేట నియోజకర్గం నుండి నియోజకర్గం అధ్యక్షులు చాతాల్ల వేణుగోపాల్ అధ్యక్షతన ప్రజలు నాయకులు కార్యకర్తలు భారీగా బయలు దేరారు. బిఎస్పీ శ్రేణులు బస్సు ను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ బహిరంగ సభకు పిపిఎల్ రాష్ట్ర కన్వీనర్ చాతల్ల సదానందం, నియోజకర్గ ప్రధాన కార్యదర్శి వూరి బండి ఓంకార్ యాదవ్, మండల అధ్యక్షులు మెరుగు కృష్ణ గౌడ్, బిఎస్పీ నాయకులు మేకల అభినేష్, మండల ఉపాధ్యాక్షులు నదునూరి పవన్ కళ్యాణ్, మేకల హరికృష్ణ, బూత్ అధ్యక్షలు నదునూరి విల్సన్, ఇల్లందుల పద్మ, గోవిందు దేవెందర్, దామెర పవన్ కళ్యాణ్, కట్కూరి రాహుల్, పమిండ్ల విఠల్, నదునూరి వంశీ, పుల్ల సతీష్, బాలు, దామెర మను, వంగ వినోథ్, శ్రీపాల్, ఇల్లందుల యుగంధర్, తదితరులు వెళ్లారు.

## మేడే ఉత్సవాలను జయప్రదం చేసిన బిఎన్ఆర్‌కెఎస్ సంఘం

**మామునూర్ ప్రభాతవార్త మే 07:**

బిఎన్ఆర్‌కెఎస్ రాష్ట్ర కమిటి కార్మిక సంఘం ఆధ్వర్యంలో జనగామ జిల్లాలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిదిగా బిఎన్ఆర్‌కెఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కామల్ల ఐలన్న పాల్గొని మాట్లాడుతూ మొక్కవోని ధీక్షగా నీతి నియమాలతో కూడిన లక్షనాలతో కార్మిక పక్షాన నిలబడడం వలనే బిఎన్ఆర్‌కెఎస్ సంఘం రెండు వసంతాలుగా పోరాటం చేస్తూ చరిత్రలో నిలబడిందని అన్నారు. రాష్ట్రంలోని కార్మికులు ఐక్యతతో ఏకతాటిపైకి వచ్చి పోరాటం చేస్తేనే కార్మికుల సమస్యలు పరిష్కరించ బడుతాయని అన్నారు. అసమర్ధ ప్రభుత్వాలను తరిమికొట్టి కార్మిక హక్కులను కాపాడుకోవాలని అందుకు బిఎన్ఆర్‌కెఎస్ ఎప్పుడూ కార్మికులకు అందుబాటులో ఉంటుందని అన్నారు. అనంతరం రాష్ట్ర భవణ నిర్మిణంకు, జిల్లాల కమిటీలకు త్వరలో జరిగే రాష్ట్ర మహాసభలకు దాతలు ఆర్ధిక వనరుల విషయంలో సహకరించి సంఘం బలోపేతానికి కృషి చేయాలని ఈ సంధర్బంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాక్షులు ఎస్‌కె అలీ, రాష్ట్ర కార్యదర్శి మధు, రాష్ట్ర కమిటి సాయకులు జిల్లా నాయకులు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా: కేవీ రంగాకిరణ్

*సుజాతనగర్, మే 7 - ప్రభాతవార్త:*





మండలంలోని లక్ష్మీదేవిపల్లి గ్రామ పంచాయతీలో నూతనంగా నిర్మించిన శ్రీ ఆంజనేయస్వామి ఆలయ పునర్నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానని బీజేపీ జాతీయ మీడియా సెల్ కో ఆర్డినేటర్, ఓబీసీ కేవీ రంగాకిరణ్ అన్నారు. ఆదివారం జరిగిన పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భూక్యా రాజేష్ నాయక్, సర్పంచ్ బానోత్ లక్ష్మణ్, శంకర్, మాజీ సర్పంచ్ కున్సోత్ ధర్మా, చింతలచెర్వు శ్రీనివాసరావు, జల్లారపు శ్రీనివాస్, సాయి కిరణ్, సాయి, శ్రీను, కుమార్, వినోద్‌కుమార్‌లు పాల్గొన్నారు.

# మన్నెం వీరులు అల్లూరి సీతారమరాజు 99వ వర్ధంతి

*జూలూరుపాడు, మే 7 - ప్రభాతవార్త:*




మన్నెం వీరుడు అల్లూరి సీతారామరాజు 99వ వర్ధంతి సందర్భంగా జూలూరుపాడు మండలంలోని గుండ్లరేవు గ్రామంలో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ జరిగింది. గ్రామ పార్టీ కార్యదర్శి తాటి నరసింహారావు అధ్యక్షత వహించగా బానోత్ ధర్మా మాట్లాడుతూ... సీతారామరాజు చూపిన తెగువ, పోరాటం, ధైర్యసాహసాలు అందరికీ మార్గదర్శకం అని అన్నారు. దొడ్డిదారిన ప్రభుత్వ రంగ పరిశ్రమలను బంగారు పళ్లెంలో పెట్టి కార్పొరేట్ శక్తులకు అమ్మివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి పాలకులకు వ్యతిరేకంగా బలమైన ప్రజా పోరాటాలు నిర్వహించి మరో పోరాటానికి సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య, వెంకటేశ్వర్లుం, సుశీల, సాయి, రామకృష్ణ పాల్గొన్నారు.

# నేడు ప్రజావాణి

*కొత్తగూడెం, మే 7 - ప్రభాతవార్త:*

సోమవారం ఐడీవోసీ కార్యాలయంలో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని డీఆర్వో అశోక్ చక్రవర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు.

# అన్నమాట తప్పని నామా...

## - ఎమ్మెల్యే చొరవతో పనులు

## ప్రారంభించిన రైల్వే అధికారులు

*చంద్రుగొండ, మే 7 - ప్రభాతవార్త:*







ఎంపీ నామా, ఎమ్మెల్యే మెచ్చ మాట అంటే మాటే ఇచ్చిన మాట కట్టుబడి గత డిసెంబర్ 28న చంద్రుగొండ మండలం రావికంపాడు గ్రామానికి చెందని మహిళా రైతు పొడియాల రామలక్ష్మీ తమ వ్యవసాయ పనులు నిమిత్తం చేనుకు వెళ్తున్న క్రమంలో తమ ఇండ్లకు కూత వేటు దూరంలో ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి కింద నుంచి వెళ్లేందుకు నాలుగు అడుగులు లోతు నీరు చేరడంతో పక్కనే రైల్వే పట్టాలు దాటుతున్న క్రమంలో రైలు ఢీకొనడంతో మృతి చెందిన రామలక్ష్మీపై ప్రత్యేక కథనం వార్తా పత్రికలో వచ్చిన శీర్షికకు ఎమ్మెల్యే మెచ్చ, ఎంపీ నామాలు స్పందించి రామలక్ష్మీ కుటుంబానికి పరామర్శించిన ఘటన జరిగింది. వెంటనే సెంట్రల్ రైల్వే అధికారులతో మాట్లాడి ప్రమాదానికి కారణమైన అండర్‌బ్రిడ్జిను కొన్ని మార్పులు చేసి ప్రజలకు ఉపయోగపడేలా చూడాలని ఆదేశించారు. ఆదేశాల మేరకు ఆరు నెలలు గడుస్తున్న ఇచ్చిన మాట తప్పకుండా రైల్వే అధికారులతో మాట్లాడి అశ్వారావుపేట ఎమ్మెల్యే సహకారంతో ఆదివారం పనులను ప్రారంభించినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు దారా వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రజల సంక్షేమమే టీఆర్ఎస్ పార్టీ ధ్యేయమన్నారు. రామలక్ష్మీ మృతి వారనత పత్రికలో వెలువడిన శీర్షికకు చలించిపోయామని, తమవంతుగా ఎమ్మెల్యే సహకారంతో ఎంపీ నామా నాగేశ్వరరావు గుర్తు చేస్తూ ఇచ్చిన మాట తప్పకుండా రైల్వే అధికారులతో మాట్లాడి పనులు చేపట్టడంతో నామా నాగేశ్వరరావుకు ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావుకు రావికంపాడు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. పనులు జరుగుతున్న క్రమంంలో సర్పంచ్ రన్యా నాయక్, బీఆర్ఎస్ నాయకడులు భూపతి రమేష్, రసూల్, మద్దిరాల చిన్న పిచ్చయ్య, మేడ మోహన్‌రావు, సత్తి నాగేశ్వరరావు, సుర వెంకటేశ్వర్లు, కొదుమూరి జనార్ధన్‌రావులు పాల్గొన్నారు.

# సిపిఆర్ఎంఎస్ ట్రస్ట్ బోర్డు మెంబర్‌గా మాదవ్‌నాయక్

*భూపాలపల్లి, మే07, ప్రభాతవార్త*



కోలిండియాలో సీపీఆర్ఎంఎస్ ట్రస్ట్ బోర్డు మెంబర్‌గా ఏబికేఎంఎస్ (బిఎంఎస్) తరపున పి మాదవనాయక్ ఎంపిక చేయటం జరిగిందని భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్, కార్యదర్శి వెలబోయిన సుజేందర్ తెలిపారు. జాతీయ బొగ్గు గనుల పరిశ్రమల ఇంచార్జీ కొత్తకాపు లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ఏబికేఎంఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి సుధీర్ గురుడే కోలిండియా సీపీఆర్ఎంఎస్ ట్రస్ట్ బోర్డు మెంబర్‌గా మాదవనాయక్‌ను నియమించటం జరిగిందన్నారు. ఈ మేరకు ఉత్తర్వులను కోలిండియా చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌కు పంపించటం జరిగిందని వెల్లడించారు. ఈ నియాకంకు సహకరించిన కొత్తకాపు లక్ష్మారెడ్డికి భూపాలపల్లి బ్రాంచీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# బొడ్రాయి ప్రతిష్టాపనలో ఎమ్మెల్యే గండ్ర ప్రత్యేక పూజాలు

## -రూ.50 వేల విరాళం

*చిట్యాల, మే 07, ప్రభాతవార్త*

మండలంలోని జడల్‌పేట భీష్మనగర్‌లలో జరుగుతున్న భూలక్ష్మి మహాలక్ష్మి పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన ఎంతో వైభవపేత ంగా జరుపుకుంటున్నారు. గ్రామాస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవార్లకు అభిషేకాలు నిర్వహించి పూర్ణితులవుతున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులంతా పాడిపంటలతో సుబిక్షంగా ఉండాలని దేవతలను వేడుకున్నారు. అనంతరం విగ్రహల దాతగా రూ 50 వేల నగదును విరాళంగా ఇచ్చారు. సర్పంచ్ కామిడి రత్నాకర్ రెడ్డి గ్రామ పెద్దలు విరాళాన్ని స్వీకరించారు. ఎమ్మెల్యే వెంటా ఎంపిపి దావు వినోద వీరారెడ్డి, జెడ్పిటిసి గొర్రె సాగర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆరెపల్లి మల్లయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గోన్నారు.

# ఘనంగా రాపోలు వీరా మోహన్ పుట్టిన రోజు వేడుకలు

*చిట్యాల, మే 07, ప్రభాతవార్త*

జాతీయ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ గారి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో పద్మశాలి మండల అధ్యక్షుడు, జాతీయ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి కట్కూరి నరేందర్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ రాష్ట్ర చేనేత పద్మశాలీల ఐక్యత కొరకు ఆయన చేస్తున్న కృషిని అభినందిస్తూ కొనియాడారు. శ్రీ మార్కండేయుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్పూర్తిగా కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మశాలి వీవర్స్ వెల్ఫేర్ సొసైటి ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు సామల ధనంజయ, కొక్కుల రాములు. సామల కృష్ణస్వామి చింతకింది దశరథం. ఈగ మార్కండేయ క్యాతం రాజు, నాగుల శ్రీనివాస్ చింతల మహేందర్, కట్కూరి రాజు, పాల్గోన్నారు.

# అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఉపేక్షించేది లేదు

## -మాజీ ఎంపిపి బందెల స్నేహలత నరేష్

*టేకుమట్ల, మే 07, ప్రభాతవార్త*

మహిళ పై గౌరవం లేకుండా అనుచిత వాఖ్యలు చేస్తే ఉపేక్షించేది లేదని అనుచిత వాఖ్యలు చేస్తే ఉపేక్షించేది లేదని బిఆర్ఎస్ నాయకురాలు మాజీ ఎంపిపి బందెల స్నేహలత నరేష్ హెచ్చరించారు. ఈ మేరకు మండల కేంద్రంలో ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, మండల అధ్యక్షుడు సట్ల రవి గౌడ్‌లతో కలిసి ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ నాయకులకు అనుభవ రాహిత్యం ఉందని ఆరోపించారు. ప్రజాస్వామ్యబద్ధంగా పార్టీలు నేతలు వ్యక్తి గత దూషణలకు వెళ్లడం సరికాదని హితవు పలికారు. కాంగ్రెస్ నాయకులు తమ పై చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని వివరించారు. కొనుగోలు చేసిన భూములను ఆక్రమించారని ఆరోపించడం అవివేకమని మండిపడ్డారు. నాయకులు చేస్తున్న అసత్యపు ఆరోపణలను తోషిపుచ్చకుండా కాంగ్రెస్ నేత గండ్ర సత్యనారాయణరావు తమ పై చేస్తున్న అసత్యపు ఆరోపణలను వాపస్ తీసుకోవాలని డిమాండ్ చేశారు. వ్యక్తి గత దూషణలకు వెళ్లి మహిళా నాయకురాలిపై కాంగ్రెస్ కార్యకర్తలు చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

# తెలంగాణలో బీఎస్పీ మార్క్ చూపిస్తాం

**- తెలంగాణ భరోసా మహాసభకు వేలాదిగా తరలిన కార్యకర్తలు**

**- జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన యెర్రా కామేష్**



*కొత్తగూడెం టౌన్, మే 7 - ప్రభాతవార్త:*

తెలంగాణలో ఎన్నికల శంఖారావాన్ని బహుజన్ సమాజ్ పార్టీ పూరిస్తుందని, ఇక తాడోపేడో తేల్చుకొని తీరుతామని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయం నుంచి తెలంగాణ భరోసా సభకు హైదరాబాద్‌కు బయల్దేరుతున్న సందర్భంగా పార్టీ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. బస్టాండ్ సమీపంలోని పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా పోస్టాఫీస్ సెంటర్‌కు చేరుకొని పోస్టాఫీస్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణలో రాజ్యాధికారం దిశగా బీఎస్పీ ఆలోచనలు చేస్తుందని అన్నారు. అందుకు అనుగుణంగానే ప్రణాళికలు సిద్దం చేసుకున్నామని, బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి ముఖ్య అతిథిగా జరిగే తెలంగాణ భరోసా మహాసభతో బీఎస్పీ పూర్తిస్థాయిలో రానున్న ఎన్నికలకు సర్వం సన్నద్ధం అవుతుందని అన్నారు. రాష్ట్రంలో పాలన పూర్తిగా గాడి తప్పిందని, అవినీతి రాజ్యమేలుతోందని ఆరోపించారు. భవిష్యత్ తరాలకు భరోసా కల్పించాలంటే ఒక్క బహుజన్ సమాజ్ వాది పార్టీతోనే సాధ్యమవుతుందని, ఈ దఫా తెలంగాణలో జరిగే ఎన్నికల్లో బీసీలు ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు అగ్రవర్ణ పేదలను అక్కున చేర్చుకునే విధంగా ముందుకు సాగుతామని వివరించారు. సాయి, స్వేరోస్ జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి హరిబాబు, నాగుల రవికుమార్, కోలా మల్లికా, బండి రమణి, ప్రవీణ్ కుమార్, కేతిని కుమారి పాల్గొన్నారు.

## నిరుద్యోగ జంగ్ సైరన్ సభను విజయవంతం చేయండి

**- టీసీపీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ**

*కొత్తగూడెం టౌన్, మే 7 - ప్రభాతవార్త:*



నిరుద్యోగ జంగ్ సైరన్ సభను విజయవంతం చేయాలని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని రైటర్‌బస్తీలో ఉన్న జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... సోమవారం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ తెలంగాణ పర్యటనలో భాగంగా సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే నిరుద్యోగ జంగ్ సైరన్ సభలో తెలంగాణ విద్యార్థి, నిరుద్యోగ యువత సమస్యల పరిష్కారంకై బాసటగా నిలవాలని కోరారు. ఈ సమావేశంలో రాయల శాంతయ్య, సకినాల వెంకటేశ్వర్లు, ఆంతోటి పాల్, గిన్నారపు నాగేందర్, జరీనా, సైమన్, కలిపాక సత్యనారాయణ, శనగ లక్ష్మణ్, మూడ్ విజయ్, గడ్డిగుట్ట నరేష్, బట్టు గణేష్‌లు పాల్గొన్నారు.

## కోలిండియాలో సీపీఆర్ఎంఎస్ ఎన్ఈ ట్రస్టుబోర్డు సభ్యులుగా మాధవ్ నాయక్

*కొత్తగూడెం, మే 7 - ప్రభాతవార్త:*



కోలిండియాలో సీపీఆర్ఎంఎస్ - ఎన్ఈ ట్రస్టు బోర్డు సభ్యులుగా ఏబీకేఎంఎస్ బీఎంఎస్ తరపున మాధవ్ నాయక్ ఎంపికయ్యారు. ఈ నెల 6వ తేదీన జాతీయ నాయకులు బొగ్గు పరిశ్రమల ఇంచార్జి కొత్తకాపు లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ప్రధాన కార్యదర్శి సుధీర్ గరుడే కోలిండియాలో ట్రస్టు బోర్డు సభ్యులుగా మాధవ్‌నాయక్‌ను నామినేట్ చేస్తూ కోలిండియా సీఎండీకి ఉత్తర్వులు పంపించారు. ఈ మేరకు మాధవ్‌నాయక్‌ను ఎంపిక చేశారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రమశక్తి అవార్డు గ్రహీతకు సన్మానం

*కొత్తగూడెం మున్సిపాలిటీ, మే 7 - ప్రభాతవార్త:*



శ్రమశక్తి అవార్డు గ్రహీత టీబీజీకేఎస్ 11మెన్ కమిటీ మెంబర్ కాపుకృష్ణను రామవరం బీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ గౌస్ అధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మన ప్రాంత వాసికి శ్రమశక్తి అవార్డు రావడం చాలా గర్వకారణంగా ఉందని, ఇంకా కార్మికుల మన్ననలు పొందుతూ కార్మికులకు సేవ చేస్తూ ఇటువంటి అవార్డులు మరెన్నో తీసుకోవాలని, ఇంకా పేరుప్రఖ్యాతలు సాధించాలని అన్నారు. దొమ్మేటి నాగేశ్వరరావు, మకజీద్, రాజేందర్, అవునూరి చందర్, కొయ్యడ శ్రీను, పురుషోత్తం, అరుణ్, రాజు పూర్ణ, రవి, దేవేందర్, కేశవ్, సాగర్, అవినాష్, రాజు, రమేష్, కృష్ణ, చిన్ని, రాజ తదితరులు పాల్గొన్నారు.

## ఆటోను ఢీకొట్టిన కారు

**- నలుగురికి పరిస్థితి విషమం**

**- మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలింపు**

**- కేసు నమోదు చేసిన పోలీసులు**

*చుంచుపల్లి, మే 7 - ప్రభాతవార్త:*



మండలంలోని 4 ఇంక్లైన్ జాతీయ రహదారిపై ఆటోను కారు ఢీకొట్టిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన పోలీసులు, బందువులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... విజయవాడ నుంచి హైవే రోడ్డుపై భద్రాచలం వైపు వెళ్తున్న టీఎస్ 27 ఎఫ్ 4066 నంబర్ గల కారు అతివేగంగా వస్తున్న క్రమంలో 4 ఇంక్లైన్ బస్టాండ్ వద్ద రోడ్డు క్రాస్ చేస్తున్న టీఎస్ 28 టీఏ 9972 ఆటోను ఢీ కొట్టడంతో ఆటో హైవేపై పల్టీ కొట్టగా అందులో ఉన్న ప్యాసింజర్లు రోడ్డుపై చల్లాచెదురుగాపడటంతో స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని స్థానికుల సహాయంతో క్షతగాత్రులను జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించారు. క్షతగాత్రులను వైద్యులు పరీక్షించి ఐదుగురిలో నలుగురికి కాళ్లు చేతులు విరగడంతో పాటు తలకి, ఛాతికి బలమైన గాయాలు కావడంతో నలుగురికి పరిస్థితి విషమంగా ఉందని, వారిని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారని వైద్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## పాల్వంచ వార్త

## మానవత్వం చాటుకున్న మార్కెట్ కమిటీ చైర్మన్

*ఇల్లెందు రూరల్, మే 7 - ప్రభాతవార్త:*



మండలంలోని రేపల్లెవాడ గ్రామ పంచాయతీలో నిజాంపేట గ్రామంలో ప్రధాన రహదారి అయిన మహబూబాబాద్ ఇల్లెందు రహదారిపై ద్విచక్ర వాహనాలు ఎదురు ఎదురుగా ఢీకొట్టుకున్నాయి. అటుగా వెళ్తున్న ఇల్లెందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ హరిసింగ్ నాయక్ వెంటనే స్పందించి తన వాహనంలో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. గాయాలైనటువంటి క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం వైద్యులను ఫోన్ చేసి చికిత్స అందించాల్సిందిగా తెలియజేశారు. సంఘటన స్థలంలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు గాజుల వెంకన్న, నారాయణ గాయపడిన వారితో ఆస్పత్రికి వెళ్లారు.

## పిడుగుపాటుకు రెండు పశువులు మృతి

*జూలూరుపాడు, మే 7 - ప్రభాతవార్త:*



మండల పరిసర ప్రాంతాల్లో ఆదివారం ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. పెద్ద హరిజనవాడ గ్రామంలో పిడుగుపాటుకు రెండు పశువులు మృతి చెందాయి. మేత కోసం వెళ్లిన పశువులు చెట్టు కింద ఉండటంతో అకస్మాత్తుగా చెట్టుపై పిడుగుపడి చెట్టు కింద ఉన్న రెండు పశువులు మృతి చెందాయి. వ్యవసాయ పనులు ప్రారంభమవుతున్న తరుణంలో దుక్కిటెద్దులు మృతి చెందడంతో రైతులు కొమ్ము కృష్ణ, సాదా వజ్రమ్మలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆదుకుఓవాలని కోరారు. పిడుగుపాటుకు పశువులు మృతి చెందిన సమాచారం తెలుసుకున్న జూనియర్ వెటర్నరీ అధికారి రాజేష్ సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు.

## గెలుపోటములు సమానంగా స్వీకరించాలి

**- ఇన్‌కంట్యాక్స్ కమిషనర్ జీవన్‌లాల్**

*జూలూరుపాడు, మే 7 - ప్రభాతవార్త:*

క్రీడా పోటీల్లో పాల్గొన్న ప్రతీ కార్మికుడు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని తెలంగాణ రాష్ట్ర ఇన్‌కంట్యాక్స్ కమిషనర్ లావుదానయ జీవన్‌లాల్ అన్నారు. మండల కేంద్రంలో జరుగుతున్న రెండు జిల్లాల స్థాయి క్రికెట్ పోటీలు చివరిరోజు ఆదివారం ఆటను ఆయన బ్యాటింగ్ చేసి ప్రారంభించారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని అన్నారు. మండల కేంద్రాల్లో క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. మొదటి బహుమతి విజేత మణుగూరు జట్టుకు రూ.75 వేలు, రెండో బహుమతి విజేత జూలూరుపాడు జట్టుకు రూ.50 వేలు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లకావత్ గిరిబాబు, క్రీడాకారులు, నిర్వాహకులు పాల్గొన్నారు.



# నత్తనడకన కొనుగోళ్లు..!



## మండలంలో ఊపందుకోని ధాన్యం కొనుగోళ్లు

## తేమశాతం రాకపోవడంతో కొనుగోళ్లలో ఆలస్యం

## అకాల వర్షాలతో కేంద్రాల్లోనే తడిసి మొలకెత్తుతున్న ధాన్యం

## ప్రైవేటు వైపు మొగ్గు చూపుతున్న రైతులు

## తక్కువ ధరకే అమ్ముకుంటున్న వైనం

కరకగూడెం,ప్రభాతవార్త:

ఓవైపు అకాల వర్షాలు చేతి కందిన పంటను నేలపాలు చేస్తున్నాయి.పూర్తియి కొనుగోలు కొనుగోలు కేంద్రాలకు,కల్లాలకు చేరిర వారి ధాన్యాన్ని తేమ ఉందని,తడిసిందని కనకపోవడం రైతులను ఆందోళనకు గురి చేస్తోంది.బారీ ఆవలతో యాసంగి,వరిసాగు చేపట్టిన రైతులు ఇప్పుడు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.మండలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి చివరి గింజ వరకు కొంటామని ప్రభుత్వం ప్రకటించినా 20 రోజులుగా కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయి.వరుసగా కురుస్తున్నఅకాల వర్షాలకు వారి పైరు గింజలతో సహా నేల రాలి రైతులకు తీవ్ర నష్టాల పాలు చేసింది.పంట నూర్పిపడి అయన ధాన్యం కల్లాలోనే తడిసి పోతుంది.తేమశాతం రాక పోవడంతో కేంద్రంలో ధాన్యం కొనుగోలు చేయడం లేదని రైతులు వాపోతున్నారు.దీంతో చాలామంది రైతులు ఎక్కడ తమ ధాన్యం మొలకెత్తుతుందోనని,రంగు మారుతోందని ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు.అదే



అదునుగా భావిస్తున్న ప్రైవేట్ వ్యాపారులు తేమ ఉందనే కారణంతో తక్కువ ధరకు కొనుగోలు చేయడం,తరుగు తీస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కొనుగోలు కేంద్రంలోని తేమ నిబంధన లేకుండా వెంటనే కొనుగోలు చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

**వెంటనే కొనుగోలు చేపట్టాలి**
**ముంజాల మల్లయ్య కరకగూడెం**



కరకగూడెం శివారులో 3 ఎకరాల్లో వరిసాగు చేశను గత వారం రోజుల క్రితం స్థానిక కొనుగోలు కేంద్రానికి ధాన్యంతీ సుకొచ్చాను వరసగా కురుస్తున్న వర్షాలకు ధాన్యం తడిసి పోయింది.తేమ శాతం రావడం లేదని పచ్చిగా ఉందని ధాన్యాన్నికొనుగోలు చెయ్యడం లేదు.మరోవైపు వర్షాలకు ధాన్యం తడుస్తూ ఎండుతుండడంలో రంగుమారి మొలకలు వస్తున్నాయి.దీంతో నష్టపోయే అవకావం ఉంది.వెంటనే ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి..

**ప్రభుత్వం ఆదుకోవాలి**
**పాయం సమ్మక్క**



అకాల వర్షాల కారణంగా పంట దెబ్బతి న్న రైతులను ప్రభు త్వం ఆదుకోవాలి మేము రాయన పేట శివారులో 6 ఎకరా ల్లో మాకుండబం అంతా శ్రమించి వరిపంట సాగు చేసాము,తీరా పంట చేతికందే నమయానికి అకాల వర్షాలు వడగండ్ల వాన రావడంతో వరి కంకి నేలరాలింది. నీటిలో మునగడంతో ధాన్యం కుళ్లిపోయింది.గింజకూడా పనికి రాకుండా పోయింది,మా గ్రామం పరిసర ప్రాంత ప్రజల అందరి పరిస్థితి ఇలానే ఉంది.అధికారులు పంట నష్టం అంచనా వేసి రైతులను అదుకోవాలి.

# పొంగులేటి సుధాకర్‌రెడ్డిని కలిసిన బీజేపీ నాయకులు

కొత్తగూడెం, మే 7 - ప్రభాతవార్త:



ఖమ్మం జిల్లా వైరాలోని సాయిబాబా మందిర్ 14వ వార్షికోత్సవ దినరోత్సవం సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో భాగంగా హోమం, అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్సీ, తమిళనాడు రాష్ట్ర బీజేపీ కో ఇంచార్జి డాక్టర్ పొంగులేటి సుధాకర్‌రెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ మీడియా సెల్ కో ఆర్డినేటర్ కేవీ రంగాకిరణ్, ఖమ్మం జిల్లా బీజేపీ అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి చింతలచెర్వు శ్రీనివాసరావు, ఓబీసీ జిల్లా కోశాదికారి జల్లారపు శ్రీనివాస్, బీజేవైఎం నాయకులు సాయికిరణ్‌లు పాల్గొన్నారు.

# ఘనంగా ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

ఆళ్లపల్లి ప్రభాతవార్త:

మండల పరిధిలోని రాయపాడు గ్రామంలో శ్రీ శీతల పరమేశ్వరి నాబిశిల బొడ్రాయి, శ్రీలక్ష్మి, భూలక్ష్మి, ముత్యాలమ్మ, పోతురాజు, అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఆదివారం రాయపాడు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పెండేకట్ల పాపారావు, దొర పెండేకట్ల ఎర్రయ్య, పటేల్ తాటి సత్యనారాయణ, ఉప సర్పంచ్ సమ్మయ్య, గ్రామ పూజారి చిన్న పాపయ్య, ఎంఈఓ పెండకట్ల కృష్ణయ్య, గ్రామస్తులు ఎర్రయ్య, బుచ్చి రాములు రామచంద్రు, రామనాథం, నరసయ్య, నరసింహారావు, నారాయణ పెద్ద ఎర్రయ్య, వీరస్వామి, పెద్దూలయ రాంబాబు, నాగేశ్వరరావు, బుచ్చయ్య, పుల్లయ్య, వెంకటేశ్వర్లు, రాంబాబు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ప్రమాదబీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోండి

## - టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్

కొత్తగూడెం, మే 7 - ప్రభాతవార్త:

ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని ప్రతీ కార్మికుడు సద్వినియోగం చేసుకోవాలని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పిలుపునిచ్చారు. రూ.40 లక్షల నుంచి రూ.62 లక్షల వరకు ఉచిత ప్రమాద బీమా సౌకర్యం కోసం బ్యాంకు అకౌంట్లను కార్పొరేట్ శాలరీ అకౌంట్‌గా మార్పు చేసుకోవాలని డైరెక్టర్ (పా) ఇచ్చిన మాట మేరకు బీమా సౌకర్యం కల్పించినందుకు యాజమాన్యంకు, బానయంకు శాఖల వారికి అభినందనలు తెలిపారు. సింగరేణిలో పనిచేసే ప్రతీ కారిర్మకుడు వారి బానయకు అకౌంట్లను కార్పొరేట్ శాలరీ అకౌంట్‌గా మార్చుకోవాలని, దీనిద్వారా రూ.40 నుంచి రూ.62 లక్షల వరకు ప్రమాద బీమా స్కీం ప్రయోజనాలు పొందే విధంగా సింగరేణి యాజమాన్యం బ్యాంకు అధికారులతో ఒప్పందం చేసుకోవడం జరిగిందని, ఈ అవకాశాన్ని ప్రతీ సింగరేణి ఉద్యోగి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తమ జీతం పొందుతున్న బ్యాంకుకు వెళ్లి తమ అకౌంట్‌ను కార్పొరేట్ శాలరీ అకౌంట్‌గా మార్చుమని ఒక ధరఖాస్తు ఇస్తే సరిపోతుందని, బ్యాంకు వారు తక్షణమే మారుస్తారని వివరించారు. ఇంతేకాక కార్పొరేట్ శాలరీ అకౌంట్‌గా మార్చుకోవడం వల్ల మరిన్ని సౌకర్యాలు, రాయితీలు కూడా ఉంటాయన్నారు. జీరో బ్యాలెన్స్ సౌకర్యం, ఇంటి రుణం, వాహన రుణం, పర్సనల్ లోన్ తీసుకున్నప్పుడు ప్రాసెసింగ్ ఫీజులో రాయితీలు ఉంటాయని, ఉచిత చెక్‌బుక్, తాత్కాలిక ఓవర్ డ్రాఫ్ట్, లాకర్స్ ఛార్జీలలో రాయితీలు, విదేశీ విద్య రుణంలో రాయితీ తదితర అనేక సౌకర్యాలు కూడా పొందవచ్చని అన్నారు. కార్మిక సంక్షేమం దృష్ట్యా యాజమాన్యం బానయంకు శాఖల వారితో చేసుకున్న చారిత్రాత్మక ఒప్పందంను హర్షిస్తూ కొత్తగూడెం ఏరియా టీబీజీకేఎస్ తరపున డైరెక్టర్ (పా) బలరాం, సింగరేణి యాజమాన్యంకు టీబీజీకేఎస్ అధినాయకత్వానికి, బ్యాంకు శాఖల వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# దేశ రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన మహనీయుడు స్వర్గీయ ఎన్‌టీఆర్

## -ప్రజల కోసం ఎన్నో సంస్కరణలు చేసి మెప్పు పొందిన ఎన్‌టీఆర్

## -ప్రజలు మెచ్చిన పాలన అందించిన స్వర్గీయ ఎన్‌టీఆర్

## -దేశం మినీమహానాడు సభలో దేశంనేతలు

## -వెంకటేశ్వర్లు, వీరేశం, నర్సిరెడ్డి

సత్తుపల్లి, ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ 1982లో ఏర్పాటు చేసి 9 నెలల కాలంలోనే ప్రభుత్వ పగ్గాలు చేపట్టి దేశంలోనే చరిత్ర సృష్టించిన మహనీయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్.టీ.రామారావు అని తెలుగుదేశం క్రమశిక్షణ సంఘం సభ్యులు బంటు వెంకటేశ్వరరావు, తెలుగు యువత నాయకులు కాసాని వీరేశం, తెలుగుదేశం రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎన్.నర్సిరెడ్డి, ఖమ్మం పార్లమెంట్ ఇంచార్జ్ కూరపాటి వెంకటేశ్వర్లు అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ డా.ఎన్.టీ.రామారావు శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలోని మాధురి ఫంక్షన్‌హాల్లో మినీ మహనాడు వేడుకలను




అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ మహానాడు సమావేశానికి ఖమ్మం పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ కూరపాటి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిధులుగా ఆ పార్టీ జాతీయ క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు, ఆ పార్టీ అధికార ప్రతినిధి ఎన్.నర్సిరెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ యువనాయకుడు కాసాని వీరేశం హాజరై మాట్లాడుతూ .. తెలుగుదేశం పార్టీ ఏర్పడిన తరువాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆనాడు పీడిత తాడిత బలహీన వర్గాల సంక్షేమం కోసం స్వర్గీయ ఎన్.టీ.రామారావు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, ఆనాడు ప్రజల వద్దకు పాలన, రెవెన్యూలో ఏర్పడినటువంటి పట్వారీ వ్యవస్థను రద్దు చేసి పేద ప్రజలకు కిలో రూ.2ల బియ్యాన్ని, కూడు, గుడ్డ, నీడ పథకాల కింద పేదలకు గృహాలు నిర్మించి ఎంతో జనరంధిక పాలన ఆనాడు ముఖ్యమంత్రి అందించారని వారన్నారు. ఎన్.టీ.రామారావు ప్రవేశపెట్టిన ప్రజల కోసం సంక్షేమ పథకాలు ఎన్నో పాలన సంస్కరణలు నేడు ఎన్.టీ.రామారావు భౌతికంగా మన మధ్య లేకపోయినా అవే పథకాలు నేడు సమాజంలో కొనసాగుతున్నాయని ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు, నర్సింహారెడ్డి, వీరేశంలు అన్నారు. నేడు రాష్ట్రంలో కేసిఆర్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ చేసిన వాగ్దానాలు అమలు చేయక యువతను రైతులను ఎన్నో ఇబ్బందులకు గురి చేస్తున్నారని, రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసిఆర్ ఓట్ల రూపేణ బుద్ధి చెప్పి అందరూ దేశం తమ్ముళ్ళు, అభిమానులందరూ ఐక్యంగా ఉండి తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకురావాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం యువత అధ్యక్షులు పొగాకు జయరాం, ఆ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పూల అశోక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కనకాల సాంబశివరావు, స్థానిక దేశం నాయకులు బొంతు శ్రీనివాసరావు, మొరంపుడి రవి, ముప్పడి శ్యాంసుధాకర్, కంచర్ల వెంకటేశ్వరరావు, నాయుడు రామకోటేశ్వరరావు, వడ్లపూడి వేణు, జిల్లా నలుమూలల నుండి వచ్చినటువంటి దేశం నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని సోమవారం టీటీడీ గుట్ట 11 కేవీ ఫీడర్‌లో ట్రీ కటింగ్ ప్రోగ్రాంను ఏర్పాటు చేయడం జరిగిందని, కావున పాత మార్కెట్, గొల్లబజార్, ముదిరాజ్ బజార్, చాకలి బజార్, సాయిబాబా టెంపుల్ ఏరియా, ఓల్ ఎల్ఐసీ ఆఫీసు ఏరియా, అహోబిలమఠం, రంగనాయకులగుట్ట ఏరియాలలో ఉదయం 8.30 నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్ శాఖ భద్రాచలం ఏఈ మైథిలి ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

## క్రికెట్ క్రీడాకారులకు జెర్సీలు అందజేత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో కే.వీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ పోటీల సందర్భంగా కొర్సా వెంకటేశ్వరరావు స్వగ్రామమైన కొత్తపల్లి గ్రామానికి చెందిన క్రికెట్ టీంలోని క్రీడాకారులకు కే.వీ ఆర్థిక సహాయంతో క్రికెట్ జెర్సీలు, బ్యాచ్‌లు, మ్యాచ్ ఎంపైర్‌లను డ్రస్సులను ఆదివారం అందించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ కన్వీనర్ రేసు ఆదినారాయణమూర్తి, వైస్ ప్రెసిడెంట్ కొర్సా రామచంద్రయ్య, గ్రామపెద్దలు రేసులక్ష్మయ్య, జానకయ్య, రాంబాబు, ముర్రం వీరభద్రం, కల్లూరి జయబాబు, కొత్తపల్లి క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పొంగులేటికి వినతిపత్రం అందించిన వివోఏలు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండలం ఐకేపీలో పనిచేసే వీఓఏల సంఘం ఆదివారం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. తమ న్యాయమైన కోరికలు తీర్చాలని నిరవధిక సమ్మె చేపట్టామని వివోఏల సంఘం తెలిపారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ.. 2023 ఏప్రిల్ 17 నుండి రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపట్టామని, ఐకేపీ వీఓఏల సంఘం స్పష్టం చేశారు. వీఓఏలకు రూ.26వేలు గౌరవ వేతనం, పీఆర్సి అమలు చేయాలని, వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రమాద భీమా 20 లక్షలు చెల్లించాలని, ఆరోగ్య భీమా 10 లక్షలు కల్పించాలని, అర్హులైన విఓఏలను సిసిలుగా ప్రమోషన్ కల్పించాలని. వీఓఏలకు గుర్తింపు కార్డులు ఇవ్వాలనే డిమాండ్లపై సమ్మెకు దిగినట్లు వివరించారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించి తాను పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఆయనతోపాటు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, తుళ్లూరు బ్రహ్మయ్య, మాజీ పిఎసిఎస్ ఛైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విఓఏల మండల అధ్యక్షురాలు ఎన్.శ్రీలక్ష్మి, ఉపాధ్యక్షురాలు పద్మావతి, కార్యదర్శులు కామాల్బీ, వసంత, కోశాధికారి పోశమ్మ, నాగమణి, సుభద్ర, సావిత్రి, వసంత, మండలంలోని 62 మంది ఐకేపీ, వీఓఏల సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# భక్తులతో కిక్కిరిసిన భద్రాద్రి

**-నేత్రానంద పరంగా రామయ్య కళ్యాణం**

**-అధిక సంఖ్యలో వీక్షించిన భక్తజనం**

**-అత్యంత వైభవోపేతంగా జరిగిన నరసింహాస్వామి వారి రథోత్సవం, తెప్పోత్సవం**





భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకునేందుకు ఆదివారం భక్తులు పోటెత్తారు. ఆదివారం సెలవుదినం కావడంతో అనేక మంది భక్తులు శ్రీసీతారామలక్ష్మణుల దర్శనానికై భద్రాచలం విచ్చేసారు. వీరి రాకతో భద్రాద్రి పురవీధులంతా రామనామంతో మారుమ్రోగింది. కాగా అర్చక స్వాములు ఉదయం నుండే శ్రీసీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకస్వాములు వేకువ జామున దేవస్థానానికి చేరుకుని శ్రీస్వామి వారి తలుపులు తెరిచి సుప్రభాత సేవ, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహావచనం తంతును నిర్వహించారు. ముందుగా పవిత్ర గౌతమీ నదీ నుండి మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ తీర్థపు బిందెలో జలాలను తీసుకుని వచ్చి శ్రీస్వామి వార్ల మూలవరులను శుభ్రపరిచారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను భక్తుల జయ జయ ధ్వానాల నడుమ బేడా మండపానికి తీసుకుని వచ్చారు. అర్చకస్వాములు కళ్యాణ తంతు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా అర్చక స్వాములు భద్రాచల శ్రీసీతారామ చంద్రస్వామి వారి జీవిత చరిత్రను, క్షేత్ర మహత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణం జరుగుతున్నంత సేపు భక్తజనులంతా కళ్ళార్పకుండా చూస్తూ తరలించారు. కళ్యాణంలో పాల్గొన్న వారికి దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

**-భక్తులతో కిక్కిరిసిన భద్రాచలం**

భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అనేక మంది భక్తులు





ఉదయం శ్రీస్వామి వారి సన్నిధిలో సుప్రభాత సేవ, అంతరాలయంలో అర్చన, శ్రీస్వామి వారి కళ్యాణ పాదములకు అభిషేకం (భద్రుని కోవెలలో), శ్రీస్వామి వారి మూలవరులకు సువర్ణ తులసీ అష్టోత్తర శతనామార్చన, దేవస్థానం ఆవరణంలోని శ్రీఆంజనేయ స్వామి వారి ఆలయం వద్ద శ్రీరామ రక్షా పూజ, సాయంత్రం పవళింపు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అదేవిధంగా దేవస్థానం ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారిని భక్తులు దర్శించుకున్నారు. వీరి రాకతో భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం పరిసర ప్రాంగణం, పురవీధులు శ్రీరామ .. జయ రామ .. జయజయ రామ .. అనే నామస్మరణతో మారుమ్రోగాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా భక్తులందరూ కూడా శ్రీస్వామి వారిని కన్నులారా దర్శించుకునేందుకు దేవస్థాన అధికారులు, సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లను నిర్వహించారు. శ్రీస్వామి వారి దర్శనానికై క్యూలైన్‌లలో ఉన్న భక్తులకు దేవస్థాన సిబ్బంది మంచినీటి సౌకర్యం కలిస్తూ ఎప్పటికప్పుడు మంచినీటి సరఫరా చేశారు. ఈ ఏర్పాట్లను కార్యనిర్వహణాధికారి (ఈవో) ఆర్.రమాదేవీ పర్యవేక్షించారు. అధికారులందరూ భక్తుల భద్రత దృష్ట్యా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండేలా శ్రీస్వామి వారి అంతరాలయంలో ఉండి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యనిర్వహణాధికారి ఆర్.రమాదేవీ భక్తులందరికి సులువుగా దర్శనం కలిగేలా చర్యలు తీసుకోవడం పట్ల భక్తజనం హర్షం వ్యక్తం చేశారు. సుదూర ప్రాంతాల నుండి వాహనాలలో వచ్చే భక్తుల సౌకర్యార్థం ట్రాఫిక్ సిబ్బంది ప్రత్యేక పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేశారు. వాహనదారుల వలన పాదచారులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పటిష్ట చర్యలు చేపట్టారు.



**-అత్యంత వైభవోపేతంగా జరిగిన నరసింహాస్వామి వారి రథోత్సవం, తెప్పోత్సవం**

అదేవిధంగా దేవస్థాన అర్చక స్వాములు శ్రీనరసింహాస్వామి వారి కళ్యాణాన్ని శనివారం కన్నులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం స్వామి వారిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రథంలో ఆశీనులను చేసి దేవస్థాన పరిసర పురవీధులలో తిరువీధి సేవ నిర్వహించారు. ఈ రథ సేవలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆర్.దేవీ, దేవస్థాన అధికారులు పాల్గొన్నారు. రథంలో ఉన్న శ్రీస్వామివార్లను దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు విచ్చేశారు. అదేవిధంగా సాయంత్రం నరసింహాస్వామి వారికి పవిత్ర గోదావరిలో తెప్పోత్సవ కార్యక్రమాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. సాయంకాలం సమయాన పూలదండలతో అలకరించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తెప్పపై శ్రీస్వామి వార్లు పవిత్ర గోదావరిలో విహరింపజేశారు. ఈ మధుర సన్నివేశాన్ని భక్తులు కన్నులారా వీక్షించారు. అనంతరం దేవస్థానంలో అర్చకస్వాములు దొంగలదోపు కార్యక్రమాన్ని నిర్వహించారు. దొంగనే శ్రీస్వామి వారికి పరమ భక్తుడైన ఘట్టాన్ని కళ్ళకు కట్టినట్లు చూపించారు. అనంతరం స్వామి వారు అశ్వవాహనంపై ఆశీనులు అయ్యి భక్తులకు తిరువీధి సేవలో దర్శనమిచ్చారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న పొంగులేటి

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండల పర్యటనలో భాగంగా ఆదివారం పలు వివాహ వేడుకల్లో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు. ముందుగా నాగినేని ప్రోలు, రెడ్డిపాలెం గ్రామానికి చెందిన ఆయన అనుచరులు గాధ వెంకటేశ్వర్‌రెడ్డి కుమారుని పెళ్లికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. అనంతరం లక్ష్మీపురం గ్రామాలలోని వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయనతోపాటు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, నాయకులు తుళ్లూరు బ్రహ్మయ్య, పిఎసిఎస్ వైస్ ఛైర్మన్ ఆవుల నాగిరెడ్డి, లక్ష్మీపురం ఉపసర్పంచ్, మాజీ పిఎసిఎస్ ఛైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, నాయకులు క్రాంతిరెడ్డి, ఎడమకంటి రోసిరెడ్డి, బిజ్జం వెంకటేశ్వర్‌రెడ్డి, కాటం వెంకట్రామిరెడ్డి, వీరభద్రాచారి తదితరులు పాల్గొన్నారు.




# నెరవేరిన మణుగూరు ప్రాంత ప్రజల చిరకాలవాంఛ

**-మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవితకు,ప్రభుత్వ విప్ రేగాకు నియోజకవర్గ ప్రజల అభినందనలు.**

**- జడ్పిటిసి పోశం నర్సింహరావు**



*మణుగూరు రూరల్,మే 07 ప్రభాతవార్త:*
మణుగూరు నుండి కోలాపూర్ ఎక్స్‌ప్రెస్ రైలు కరోనా సమయంలో రద్దు కావడంతో ఈ ప్రాంత ప్రజలు ప్రయాణం చేయడానికి అనేక ఇబ్బందులు పడారని మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత చొరవ చూపి కేం ద్ర ప్రభుత్వంతో మాట్లాడి మణుగూరు ప్రాంతానికి ఈ రైలును తీసుకురావడంతో పారిశ్రామిక ప్రాంతమైన పినపాక నియోజకవర్గం ప్రయాణీకులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని మణుగూరు జడ్పిటిసి పోశం నర్సింహరావు అన్నారు. ఆదివారం జరిగిన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. మణుగూరు వ్యాపారస్తులు, సింగరేణి,హెవీ వాటర్ ప్లాంట్, బిటిపిఎస్ ఉద్యోగులకే కాక రాష్ట్ర ప్రజలకు ఈ ట్రైన్ ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. ఎంపీ కవితకు,నియోజకవర్గ ప్రజలకు రైలు అందుబాటులోకి రావాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేసిన ప్రభుత్వ విప్,పినపాక శాసన సభ్యులు రేగాకాంతారావుకు నియోజకవర్గ ప్రజలు అభినందనలు తెలుపుతున్నామన్నారు. ముత్యంబాబు,ఆర్ వెంకట్‌రెడ్డి, కూనవరం సర్పంచ్ ఏనిక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి ఎమ్మెల్యేపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

**-మహాజన సోషలిస్ట్ పార్టీ**

*మణుగూరు రూరల్,మే 07 ప్రభాతవార్త:*



దళిత బంధు పథకంలో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులు పెట్టాలని,తక్షణమే వారిని పార్టీ నుండి తొలగించాలని మహాజన సోషలిస్టు పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు మణుగూరు మండల కేంద్రంలో నియోజకవర్గ నాయకులు బోయిళ్ళ నరసింహారావు మాదిగ ఆధ్వర్యంలో నిరసన దీక్ష నాలుగవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఎంఎస్‌పి నాయకులు మాట్లాడుతూ.. దళితబంధు పథకంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అవినీతికి పాల్పడుతున్నారంటూ స్వయాన ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రకటించారని.. వారి వివరాలను రాష్ట్ర గవర్నర్ తెప్పించుకోవాలని ఈ కేసును హైకోర్టు సుమోటోగా తీసుకోవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని మహాజన సోషలిస్ట్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ నిరసన దీక్షలో నాయకులు కొమ్ము హుస్సేన్ మాదిగ,చిట్యాల రజిత మాదిగ,తేజ మాదిగ పాల్గొన్నారు.

## మణుగూరు విద్యుత్ శాఖ ఆర్థికసాయం

*మణుగూరు రూరల్,మే 07 ప్రభాతవార్త:*



మణుగూరు మండలం చిక్కుడుగుంట గ్రామంలో గత నెల మాటూరి సాంబయ్య అనే వ్యక్తి పూరి గుడిసె విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమయింది. విషయం తెలుసుకున్న భద్రాచలం డివిజనల్ ఇంజనీర్ కె.జీవన్‌కుమార్ బాధితుడికి తమవంతు సహాయం చేయాలని గొప్ప మనసుతో మణుగూరు విద్యుత్ శాఖ,సిబ్బంది మానవత దృక్పదంతో స్పందించి ఆదివారం రూ.20వేలు ఆర్థికసాయం,నిత్యావసర సరుకులు సాంబయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జీవన్‌కుమార్,అసిస్టెంట్ ఇంజనీర్ జి.వేణుగోపాల్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## బొబ్బర్ల సురేష్ ఉత్తమ గురుపురస్కార్ అవార్డ్ గ్రహీత

*మణుగూరు రూరల్,మే 07 ప్రభాతవార్త:*



2022-23 ఉత్తమ గురుపురస్కార్ అవార్డ్ మణుగూరు మండలం పంచముఖ వేదగాయత్రి అయ్యప్పస్వామి పీఠం గురుస్వామి బొబ్బర్ల సురేష్‌కు ఇవ్వడం జరిగిందని అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచారసభ కమిటీ సభ్యులు తెలిపారు. ఆదివారం అఖిల భారతీయ అయ్యప్ప దర్మ ప్రచారసభ ఆధ్వర్యంలో హైద్రాబాద్ మేడ్చల్ జిల్లా పూడూరు గ్రామంలో గల హరిహరనందన అయ్యప్ప స్వామి దేవాలయంలో ఈ గురుపురస్కార్ అవార్డ్‌ను సురేష్ అందుకున్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులు డిల్లి ఏడు కొండలు,నాగు,కారం కృష్ణ, బాబురావు, నాగరాజు, హిమగిరిబాబు, బద్రం తదితరులు పాల్గొన్నారు.

## వీఓఏల డిమాండ్లను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలి

*అశ్వాపురం,మే07,ప్రభాతవార్త*
వీఓఏల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని పినపాక మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, అశ్వాపురం ఎంపీపీ ముత్తినేని సుజాత డిమాండ్‌చేశారు.గత 21రోజులుగా వీఓఏలు చేస్తున్న నిరవధికసమ్మె దీక్షా శిబిరాన్ని ఆదివారం వారు సందర్శించి మాట్లాడుతూ వీఓఏల డిమాండ్లు సమంజసమేనని, ప్రభుత్వం స్పందించి వారి డిమాండ్లను నెరవేర్చాలన్నారు.ఈ కార్యక్రమంలో మొండికుంట ఎంపీటీసీ కమటం నరేష్,నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం అధ్యక్షులు తుక్కాని మధుసూదన్‌రెడ్డి, వేములపల్లి రమేష్,ఒరుగంటి రమేష్,లంకెమల్ల కొండలరావు,యక్కటి స్వనారాయణరెడ్డి,తెల్లం వీరభద్రం,బొబ్బల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సమ్మెలో సీఐటీయూ భద్రాద్రికొత్తగూడెం జిల్లా కార్యదర్శి సురకంటి అరుణ,వీఓఏల సంఘం మండల అధ్యక్షురాలు శ్రీలత,కార్యదర్శి రమాదేవి,కోశాధికారి సత్యవాణి, సుమలత, కవిత, గోవిందమ్మ, హైమావతి,డి కవిత, స్వప్న, కల్పన, జ్యోతి, ధనమ్మ, అనంతలక్ష్మి, కళావతి, సైదమ్మ, పద్మ, ధనలక్ష్మి, సుగుణ, ముత్తయ్య, శ్రీనివాస్, నాగరాజు, స్వరూప, లత, కుమారి, సుజాత, భవాని,సమ్మక్క,సుహాసిని,కరుణ,సునీత పాల్గొన్నారు.




## కాంగ్రెస్ నాయకులపై దాడుల పట్ల ఖండన

*భూపాలపల్లిరూరల్, మే07, ప్రభాతవార్త*
టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్, యూత్ అధ్యక్షుడు బండ శ్రీకాంత్‌పై జరిగిన దాడిని ఖండిస్తున్నట్లు ఉభయ రాష్ట్రాల కార్యదర్శి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పసునూటి రాజేందర్, పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ప్రకటించారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్న నాయకులను అధికార పార్టీకి చెందిన నాయకులు పోలీస్‌స్టేషన్‌కు రమ్మని పిలిచి దాడి చేయటం దుర్మార్గమని ఆరోపించారు. దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు సుంకరి రాంచంద్రయ్య, అంబాల శ్రీనివాస్, బేతెల్లి మధుకర్‌రెడ్డి, బౌతు రాజేష్, కాగితోజు రమణాచారి, పిప్పాల రాజేందర్, రాజిరెడ్డి, సోతుకు సమ్మయ్య, బానోతు రాములు, బౌతు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో కోతులకు ఆహారం పంపిణీ

*భూపాలపల్లి, మే07, ప్రభాతవార్త*



భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ భూపాలపల్లి ఆధ్వర్యంలో ఆదివారం అటవీ ప్రాంతంలోని కోతులకు ఆహార పదార్ధాలను పంపిణీ చేశారు. ఎండాకాలంలో కోతులకు ఆహారం దొరకక ఇబ్బందులు పడే అవకాశం ఉన్నందున మానవతా దృక్పదంతో భూపాలపల్లి సమీపంలోని అటవీ ప్రాంతంలో ఆహార పదార్థాలను ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో టీం లీడర్ డి సంజీవరావు, వి శ్రీనివాసరావు, తొట్ల స్వామి, సూర్యతేజ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

*అశ్వాపురం,మే07,ప్రభాతవార్త.*
అశ్వాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992-93సంవత్సరంలో పదవతరగతి చదివిన పూర్వవిద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. పదవపరీక్షల తర్వాత విడిపోయిన చిన్ననాటి స్నేహితులు 30సంవత్సరాల కలుసుకోవడంతో వారి ఆనందాలకు అవధులు లేకుండాపోయాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ కలసి జ్యోతిప్రజ్వళన చేసి సరస్వతి విగ్రహానికి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అప్పుడు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులకు ఘనసన్మానం చేశారు.చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ సరదగా పిల్లాపాపలతో గడిపారు.మరణించిన కొంతమంది స్నేహితుల ఆత్మశాంతించాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఆర్థికంగా స్థిరపడిన కొంతమంది పేదరికం అనుభవిస్తున్న స్నేహితులకు ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కైలాసం రాము,ముప్పా శ్రీను,గరికపాటి అంజన్‌రావు,సంక్ర సతీష్, శ్రీనివాస్,కటకం సత్యనారాయణ, బొజ్జా శ్రీనివాసరావు,కనతాల సత్యనారాయణ, కందుల రేణుక,కందుల సరళ, కృష్ణవేణి, రమాదేవి, కిరణ్మయి, మాధవి,నక్కనబోయిన పద్మ తదితరులు పాల్గొన్నారు. గంగాధర్ రామాచారి,చిగురుపాటి తిరుమలరావు, నాగూర్‌వలీ,దొండేటి బోస్, కొర్లకుంట



# నిరుద్యోగ యువగర్జనను విజయవంతం చేయాలి



**మహబూబాబాద్, మే7, ప్రభాతవార్త**

నేడు హైద్రాబాద్‌లోని సరూర్‌నగర్‌లో తలపెట్టిన నిరుద్యోగ యువగర్జనలో భారీగా కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, నిరుద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని జాతీయ ఆదివాసి సంఘం వైస్‌చైర్మన్ తెజావత్ బెల్లయ్యనాయక్ కోరారు. ఈ యువగర్జనలో కాంగ్రెస్ జాతీయ నాయకురాలు ప్రియాంకగాంధీ హాజరవుతున్నట్లు ఆయన పెర్కొన్నారు. ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కర్ణాటక రాష్ట్రంలో జరుగబోయే ఎన్నికల్లో మొత్తం 224 అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ 140సీట్లు గెలుపొందడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. దేశంలో బిజెపి పాలనలో విసుగు చేందిన ప్రజలు కాంగ్రెస్‌వైపు చూస్తున్నారన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం ఇస్తానని చెప్పి అధికారంలోకి రాగానే నిరుద్యోగులను దగా చేసిందని ధ్వజమెత్తారు. నిరుద్యోగభృతి ఇస్తానని, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తానని హామి ఇచ్చి ఇప్పుడు ఆ మాటే మాట్లాడడంలేదని విమర్శించారు. ఒకలక్షా తొంబై ఆరువేల ఉద్యోగాలు రాష్ట్రంలో ఖాలీగా ఉన్నాయని బిశ్వాస్ కమిటీ నివేదిక ఇచ్చిన వాటిని భర్తీ చేయలేకపోతున్నారన్నారని, సింగరేణి ఉద్యోగాలను కూడా భర్తీ చేయలేదని ఆరోపించారు. తొమ్మిదిన్నర సంవత్సరాల పాలనలో ఇంతవరకు ఒక్క డిఎస్సి కూడా వేయలేదని, గురుకుల ఉద్యోగాలను కూడా పూర్తిచేయలేదని అన్నారు. ఉద్యోగాలకు చదువకుండా తెలంగాణ ఉద్యమం కోసం 15సంవత్సరాలుగా పాల్గొని రాష్ట్రం వచ్చాక ఒక్క ఉద్యోగం కూడా రాకపోవడంతో నిరుద్యోగులు మనస్తాపంతో గుండెపోటు వచ్చి మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల జిల్లా కేంద్రానికి చెందిన కడుదుల జనార్ధన్ ఉద్యోగాల కోసం నిరంతరం చదువుతూ ఇతరులను ప్రేరెపిస్తూ ఇక తెలంగాణలో ఉద్యోగాలు రావని మనస్తాపంతో గుండెపోటుతో మరణించాడని గుర్తుచేశారు. అదేవిధంగా బొడ సునిల్, సాగర్ అనే వ్యక్తులు కూడా మరణించారని ఇలా ఎంతమంది మరణిస్తే ఉద్యోగాలు ఇస్తారో సిఎం కేసీఆర్ జవాబు చెప్పాలని ప్రశ్నించాడు. మరణించిన వారి కుటుంబంలో ఒక ఉద్యోగం ఇస్తానని, ఎక్స్‌గ్రెషియా ఇస్తానని చెప్పి ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. ఏ ఉద్యోగంలోనైనా ప్రోబెషన్ పిరియడ్ 1,2 సంవత్సరాలు ఉంటాయని కాని తెలంగాణలో పంచాయతీరాజ్ సెక్రటరీలకు నాలుగు సంవత్సరాలు పూర్తి అయినా వారు గత పది రోజుల నుండి సమ్మె చేసున్నా రెగ్యులర్ చేయకపోవడం బాధకరం అన్నారు. ప్రపంచంలో ఏ దేశంలో నాలుగు సంవత్సరాల ప్రోబెషన్ పిరియడ్ లేదని ఎద్దేవా చేశారు. కరోనా సమయంలో అంగన్‌వాడీలను, ఆశావర్కర్లను ఆదుకుంటామని భరోసా ఇచ్చి ఇప్పుడు వారిని కూడా తెలంగాణ ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుద్యోగులను తప్పకుండా ఆదుకుంటామని హామి ఇచ్చారు. ఆర్టీసి కార్మిక సంఘాలను రద్దు చేసిన చరిత్ర తెలంగాణ ప్రభుత్వానిదేనని అన్నారు. చిన్నచిన్న తప్పులను చూపి వారిని ఉద్యోగం నుండి తీసేసి కొత్త ఉద్యోగాలకు కూడా నోటిఫికెషన్ ఇవ్వడం లేదన్నారు. తెలంగాణలో నియంతృత్వ పాలన కొనసాగుతుందన్నారు. 32వేల మంది తెలంగాణ ప్రజలు ఆంధ్రాలో ఉద్యోగాలు చేస్తున్నారని వారిని తెలంగాణకు ఎప్పుడు తీసుకోస్తారో సిఎం కేసీఆర్ చెప్పాలన్నారు. బయ్యారం ఉక్కుపరిశ్రమ విభజన చట్టంలో ఉన్నా దానిని ఎందుకు ఏర్పాటు చేయడంలేదని బిజెపి ప్రభుత్వాన్ని నిలదీశారు. ఉక్కుపరిశ్రమ ఏర్పాటు చేస్తే 20వేల మందికి ఉద్యోగాలు కల్పించవచ్చున్నారు. కేంద్రంలో బిల్లు పెట్టినప్పటికీ దానిని అమలుచేపించుకోలేని దీన స్థితిలో కేసీఆర్ ఉన్నారని ఎద్దేవా చేశారు. ఇలా ప్రజలను మోసం చేస్తూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను రాబోయే ఎన్నికల్లో ప్రజలే తగిన గునపాఠం చెబుతారని హెచ్చరించారు.




## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**మరిపెడ, మే7, ప్రభాతవార్త**

పూర్వ విద్యార్థుల సమ్మేళనం అపూర్వంగా ఆదివారం నిర్వహించారు. మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని శాంతినికేతన్ ఉన్నత పాఠశాలకు చెందిన 2003-04 బ్యాచ్ విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. 19ఏళ్ల నాటి తీపి జ్ఞాపకాలు నెమరువేసుకున్నారు. ఒకరికి ఒకరు అప్యాయంగా పలకరించుకొని యెగా క్షేమాలను తెలుసుకున్నారు. అనాటి గురువులైన రేపాల యాదయ్య, రాచకొండ రామచంద్రయ్య, మెంచు అశోక్, విశ్వనాథ్, బయ్య ఉపేందర్, పొతుల జనార్ధన్‌లను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. చిన్ననాటి మధుర స్మృతులను గుర్తుచేసుకొని కడుపుబ్బ నవ్వుకున్నారు. ఈ కార్యక్రమంలో లింగానాయక్, రమేష్, దేవేందర్, నందకిషోర్, సుమన్, ప్రదీప్, అక్బర్, వెంకటేష్, ప్రబాకర్, రాము, రెడ్య, గీత, శ్రీను, కళ్యాణి, ఉమ, నీల, అనిత, సరోజ, స్వాతి, రేణుక, భాగ్యలక్ష్మి, వీరన్న, రామ్, కిషన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులందరు ఐక్యంగా పోరాడాలి



**కురవి, మే7, ప్రభాతవార్త**

కార్మికులందరు ఐక్యంగా పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయని సిపియం జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రాజు అన్నారు. ఆదివారం మేడే వారోత్సవాల్లో భాగంగా పిట్టల వెంకన్న ఆధ్వర్యంలో మండలంలోని బలపాలలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆకుల రాజు మాట్లాడుతూ.. మేడే స్ఫూర్తితో ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం మండలంలోని హాజరియా తండాలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లేడి కోటయ్య, నల్లపు సుధాకర్, బూర్గుల లక్ష్మణ్, పిట్టల దర్గయ్య, మాలోత్ కిషన్‌నాయక్, గోపి, మోహన్‌రావు, సుభద్ర, వెంకన్న, పున్నం వెంకన్న, వేణు,ఉమ,స్వరూప, వెంకన్న పాల్గొన్నారు.

## తప్పుడు ఆరోపణలు చేస్తే సహించం



**కురవి, మే7, ప్రభాతవార్త**

మండలంలోని రాజోలు గ్రామంలో సిపియం పార్టీ నాయకులు బిఆర్‌ఎస్ పార్టీ నాయకులపై అర్ధరహిత విమర్శలు చేయడం నీచరాజకీయాలకు నిదర్శనమని సర్పంచ్ షేక్ మస్తాన్, బిఆర్‌ఎస్ గ్రామపార్టీ అధ్యక్షుడు ఈడిగపల్లి వీరేందర్‌లు విమర్శించారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. సిపియం పార్టీ నాయకులు మహబూబాబాద్‌లో ఇళ్ల స్థలాలు ఇప్పిస్తామని వేల రూపాయలు వసూలు చేశారని ఆరోపించారు. నిత్యం ప్రజల కష్టాలో పాలుపంచుకునే బిఆర్‌ఎస్ నాయకులను విమర్శించడం తగదన్నారు. ఇప్పటి నుండి సిపియం నాయకులు చౌకబారు ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కొలకొట రాము, బస్వ వీరేష్, రంగనాయకులు, యాదగిరి, ఉపేందర్, వెంకన్న, సతీష్, నాగన్న, రవి, వెంకటేష్, వెంకన్న, రాంమూర్తి, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ ర్యాలీ పోస్టర్ ఆవిష్కరణ



**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, మే7, ప్రభాతవార్త**

ఈ నెల 14న జరిగే హనుమాన్ శోభాయాత్ర సందర్భంగా ఆదివారం స్థానిక మార్వాడిసత్రంలో హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సంబందిత పోస్టర్‌ను ఆవిష్కరించారు. బోయినపల్లి లక్ష్మణ్‌రావు, శ్యాంసుందర్‌శర్మ, బద్రినాథ్, హిందూభారతి, సిరికొండ సంపత్, చిరంజీవి, వీరమల్ల ప్రేమ్‌నాయుడు, సురేష్, శ్రీకాంత్ ఉన్నారు.

## ఫలించిన ఎంపి కవిత కృషి

### మణుగూరు వరకు రైలును పొడిగిస్తూ ఉత్తర్వులు

**మహబూబాబాద్, మే7, ప్రభాతవార్త**



మణుగూరు ప్రజల విజ్ఞప్తి మేరకు పలుమార్లు రైల్వే జనరల్ మేనేజర్‌ను వ పార్లమెంట్ సభ్యురాలు మాలోతు కవిత కలిసి వినతిపత్రాలను అందజేశారు. దీంతో ఆదివారం బెల్గవి నుండి సికింద్రబాద్ వరకు నడిచే ఎక్స్ ప్రెస్ రైలును మణుగూరు వరకు పొడగిస్తూ సౌత్‌జోన్ సెంట్రల్ రైల్వే ఉత్తర్వులు జారీ చేసింది. మణుగూరు ప్రాంత ప్రజలుకవితకు ధన్యవాదాలు తెలిపారు.

## అనుమానాస్పదస్థితిలో యువకుడు మృతి

**మహబూబాబాద్, మే7, ప్రభాతవార్త**



ఒ యువకుడు అనుమానాస్పదస్థితిలో మృతిచెందిన సంఘటన శనివారం రాత్రి మున్సిపాలిటీ పరిధిలోని ఈదూలపూసపల్లిలో చోటుచేసుకుంది. రూరల్ సిఐ కథనం ప్రకారం.. ఈదూలపూసపల్లికి చెందిన మహ్మద్ ఫకృద్దిన్(20) డిగ్రీ చదువుతూ మధ్యానికి బానిసయ్యాడు. ప్రతిరోజు తాగివచ్చి చెల్లెను, తల్లిని కొడుతూ ఉండేవాడు. రాత్రి తాగివచ్చి ఇంట్లో గొడవ చేసి ఫొన్ మాట్లాడుకుంటూ బయటకు వెళ్లాడు. అదే రాత్రి 12.30 గంటలకు డోర్ చప్పుడు కావడంతో తల్లి బయటకు వచ్చి చూడగానే ఉమర్ రక్తం మడుగులో మృతి చెంది పడి ఉన్నాడని తెలిపారు. తల్లి పిర్యాదు మేరకు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించి కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

## ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌లో రెవెన్యూ జట్టు విజయం



**మహబూబాబాద్, మే7, ప్రభాతవార్త**

జిల్లాకేంద్రంలోని ఎన్‌టిఆర్ స్టేడియంలో పోలీస్, రెవెన్యూ జట్లు ఆదివారం ఫెండ్లీ క్రికెట్ మ్యాచ్‌లో తలబడ్డాయి. తొలుత టాస్ గెలిచిన రెవెన్యూ జట్టు బౌలింగ్ ఎంచుకోగా బ్యాటింగ్ ఎంచుకున్న ఎస్పి శరత్‌చంద్రపవార్ ప్రాతినిధ్యం వహించిన పోలీస్ జట్టు నిర్ణిత 16ఓవర్లలో 10వికేట్ల నష్టానికి 98పరుగులు చేశారు. అనంతరం 98పరుగల లక్ష్యంతో బరిలోకి దిగిన కలెక్టర్ శశాంక ప్రాతినిధ్యం వహిస్తున్న రెవెన్యూ జట్టు 10ఒవర్లకు ఒక వికెట్‌కూడా కోల్పోకుండా విజయాన్నిసాదించింది. రెవెన్యూ జట్టులో వెంకటేష్ 39బాల్స్‌లో 69పరుగులు చేసి రెవెన్యూ జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. చివర్లో బ్యాటింగ్ వచ్చిన కలెక్టర్ శశాంక విజయానికి రెండు పరుగులు అవసరం కాగా నాలుగు కొట్టి జట్టును గెలిపించాడు.

## పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్‌చేయాలి



**మహబూబాబాద్, నెహ్రూసెంటర్, మే7, ప్రభాతవార్త**

గత పది రోజుల నుండి నిరవదదిక సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలని తెలంగాణ గిరిజన సామాజిక చైతన్యవేధిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం దీక్షా శిభిరాన్ని సందర్శించి వారికి సంఘీబావం తెలిపారు. జూనియర్ కార్యదర్శులు తమ న్యాయమైన డిమాండ్‌ల కోసం రిలేదీక్షలు చేస్తున్నా వారిని రెగ్యులర్ చేయాలన్నారు. వారు విదులు నిర్వహించిన నాలుగు సంవత్సరాల కాలాన్ని ప్రొబెషనరీ కాలాన్ని సర్వీస్ కాలంగా గుర్తించి పరిగణలోకి తీసుకోవాలన్నారు. మరణించిన వారి కుటుంబంలో ఒకరికి కారుణ్య నియామకం కింద ఉద్యోగ నియామకం చెపట్టాలని వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.




# గ్రామదేవతలను ఆరాదిస్తేనే సుఖశాంతులు

## -ముత్యాలమ్మతల్లి

### విగ్రహప్రతిష్టలో ఎంఎల్ఏ మెచ్చా

*దమ్మపేట రూరల్ ,మే 7 ప్రభాతవార్త :*

ప్రతి గ్రామంలో ఆయా గ్రామస్థులు పురాతన సిద్దాంతాలను, ఆచారాలను పాటించాలని, ముఖ్యంగా గ్రామదేవతలైన ముత్యాలమ్మ, కొర్రాజులు, కొలుపులు వంటి గ్రామదేవతలను ఆరాదించాలని, అప్పుడే గ్రామాలు సుఖశాంతులతో వర్ధిల్లుతాయని అశ్వారావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం మండలంలోని పలు శుభకార్యాలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా అంకంపాలెం గ్రామంలో ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా



హాజరయ్యారు. గ్రామస్థులు పుష్పగుచ్చంతో స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని స్తానిక జడ్‌పిటిసి పైడి వెంకటేశ్వరరావు, నాగమణి దంపతులచే గావించారు. అనంతరం ఎంఎల్ఏ మాట్లాడుతూ ఇప్పటి వరకు అంకంపాలెం గ్రామానికి మౌలిక సదుపాయాల కల్పనలో బిఆర్‌యస్ ప్రభుత్వం కృషి చేసిందని అన్నారు. వచ్చే ఎన్నికల సమయంలో ప్రజలు గుర్తుంచుకొని అభివృద్ధి చేసే పార్టీలను, నాయకులను గెలిపించుకుంటే మన ప్రాంతాలు మరింత మెరుగుపడే అవకాశం ఉందన్నారు. ముత్యాలమ్మ గుడికి కావాల్సిన మౌలిక సధుపాయాలను తమరి దృష్టికి తీసుకురావాలని కోరారు. భక్తులు వందలాదిగా పాల్గొని ప్రతిష్ట కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో బిఆర్‌యస్ పార్టీ మండల అధ్యక్షులు దొడ్డాకుల రాజేశ్వరరావు, మార్కెట్‌కమిటీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, సర్పంచ్ కాకా అనూష భరత్, యంపిటిసి సోడెం వెంకటలక్ష్మి గంగరాజు,మాజీ సర్పంచ్ మోకాళ్ళ గురుమూర్తి, యువనాయకులు పైడి సాయికుమార్, దమ్మపేట ఉపసర్పంచ్ దారా యుగంధర్, దిశ కమిటీ జిల్లా అధ్యక్షులు గారపాటి సూర్యనారాయణ, అబ్దుల్ జిన్నా తదితరులు పాల్గొన్నారు.

# నాలుగేళ్ళుగా తిరుగుతున్నా... పెన్షన్ రాదాయే

### వృద్దాప్యంలో ఎలా బ్రతికేది....? నేను అర్హురాలిని కాదా...?

*దమ్మపేట రూరల్ ,మే 7 ప్రభాతవార్త :*

సారూ... నాకు పెన్షన్ రాక నాలుగేళ్ళు అయ్యింది. భర్త అనారోగ్యంతో మరణించి నాలుగేళ్ళు దాటింది. నాకెవరూ దిక్కూమొక్కు లేరు. ప్రభుత్వం ఆదుకుంటాదని ,పెన్షన్ ఇస్తరని ఎవరో చెబితే అందుకు అవసరమైన అన్నికాగితాలతో ఇప్పటికే అనేక సార్లు అధికారుల కాడకు పోయినా. ధరఖాస్తులు పెట్టినా... ఐనా పెన్షన్ రాలేదాయే. ఒక వేళ నాకేమైనా ఆస్తులు, భూములు ,బిల్డింగ్‌లు ఏమైనా ఉన్నాయో తెలియదు కానీ, నాలుగేళ్ళ నుండి వరుసగా కాగితాలు పెడుతునే ఉన్నా. నాకెందుకో పెన్షన్ రావడంలేదు. ఇదిగో నా ఆదార్ కార్డు .దీనిలో ఏమైనా భూములు వగైరా ఏమైనా స్థిరాస్థులు ఉన్నట్లు ఏమైనా ఉన్నాయోమో చూడండయ్య.... నాకున్నది ఒక పూరిగుడిసె. నాభర్త అనారోగ్యంతో నాలుగేళ్ళ క్రితం చనిపోయాడు. వృద్దాప్య పెన్షన్ ఐనా ఇవ్వొచ్చు , లేదంటే వితంతు పెన్షన్ ఐనా ఇవ్వొచ్చు కదా. అర్హతలు ఉన్నా రాని పెన్షన్ కోసం





ఎదురుచూపులు చూస్తూ నేనుకూడా ఎప్పుడో ఒకప్పుడు కాటికి చేరుకోవాల్సిందేగా... అంటూ ఓ వృద్దాప్య మహిళ తనగోడు ను ఆదివారం ప్రభాతవార్తకు వినిపించిన ఘటన మండలంలోని అప్పారావుపేట గ్రామంలో నెలకొంది. వడిచాట పాంచాలి (56) .భర్త నాగేశ్వరరావు , నాయకపోడు కులానికి చెందిన వృద్దురాలు, ఈమె అప్పారావుపేటలో నివాసం ఉంటుంది. భర్త, ఈమె కలిసి కూలలి పనులకు వెళ్ళి జీవనం సాగించేవారు.అకస్మాత్తుగా భర్త నాగేశ్వరరావు అనారోగ్యంతో మంచం పట్టగా తానొక్కతే నాలుగేళ్ళ క్రితం వరకు కుటుంబాన్ని , భర్తని పోషించుకుంది. భర్త మరణంతో ఒంటరిగా జీవిస్తుంది. వృద్దాప్యంలో కుటుంభసభ్యులు ఆదుకోవడం లేదు. కనీసం ప్రభుత్వ మైనా పెన్సన్ ఇచ్చి ఆర్ధికంగా అదుకుంటుందేమోనని



ఎదురుచూస్తూ ఇప్పటికే నాలుగేళ్ళ కాలం వృధా అయ్యిందని తనగోడు వినిపించింది. పెన్షన్ రాకపోవడానికి గల కారణాలు ఏమై ఉంటాయని అధికారులను అడిగినా సమాధానం చెప్పే నాధుడే లేదని విలపిస్తుంది. దొడ్డిదారిలో అక్రమార్కులకు పెన్షన్‌లను అధికారులు కొందరు మంజూరు చేస్తున్నారనే ఆరోపణలు మండలంలో అనేక చోట్ల వినిపించడం పరిపాటిగా మారింది. కానీ అర్హులైన వారికి పెన్షన్ రాకుండా అడ్డదారి లో ధనార్జనకు ఎదురుచూపులు చూస్తున్నారని మరికొందరు అధికారుల తీరుపై విమర్శలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైన మండల అధికారులు పరిశీలన జరిపి అర్హులైన వారికి పెన్షన్ లు అందించాలని, లేని పక్షంలో ప్రభుత్వం అభాసుపాలవుతుందని ప్రతిపక్ష నేతలు మండిపడుతున్నారు.

# నారంవారిగూడెంలో ప్రారంభమైన చిన్న కొర్రాజుల జాతర



*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని కొత్తనారంవారిగూడెం గ్రామంలో ఆదివాసీ నాయకపోడు గిరిజనులు నిర్వహించే శ్రీశ్రీశ్రీ చిన్న కొర్రాజుల స్వామి జాతర ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ క్రమంలో స్వామివారిని గ్రామ పొలిమేర నుండి ఊరేగింపుగా మేళ తాళాలతో, మంగళ వాయిద్యాలతో, డోలు చప్పుళ్ళతో, గణాచారుల నృత్యాలు, కుర్రకారు కేరింతల నడుమ గ్రామంలో ప్రతీ వీధికి ప్రతీ ఇంటికి తీసుకువెళ్ళారు. ఊరేగింపు అనంతరం స్వామివారిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆలయంలో స్వామివారిని ఉంచారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఐదు రోజుల పాటు స్వామివారికి సేవా కార్యక్రమం





జరుగుతుందని తెలిపారు. స్వామివారికి కొలబియ్యం, సూర్య పట్నం, చంద్రపట్నం, సరువులు, కొండాలు, గంధపళ్ళు కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. కావున కులమతాలు బేధం లేకుండా ప్రతీ ఒక్కరూ కూడా ఈ జాతర మహోత్సవంలో పాల్గొనాలని కోరారు.

# పద్మశాలీలు రాజకీయాల్లో రాణించాలి

*ఖిలావరంగల్, మే7, ప్రభాతవార్త*

పద్మశాలీలు రాజకీయాల్లో రాణించాలని సంఘం అధ్యక్షుడు బుదారపు భాస్కర్ అన్నారు. ఆదివారం సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పద్మశాలిలు రాజకీయ రంగంలో ఉన్నతస్థాయిలో ఎదగాలని, పరస్పరం సహకరించుకోవాలన్నారు. సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఇటీవల పోపా రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన శామంతుల శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన వోడ్నాల నరేందర్, సేవారత్న అవార్డు గ్రహీత డాక్టర్ రమేష్, కవికోకిల అవార్డు గ్రహిత గుండు కోటేశ్వర్లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సింగం వెంకట్రాంనర్సయ్య, చి సోమయ్య, ఆడేపు శ్యామ్ పాల్గొన్నారు.

# గుంటిమడుగులో హాత్ సే హాత్ జోడో యాత్ర



*అశ్వారావుపేట రూరల్, మే 7 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని గుంటిమడుగు గిరిజన గ్రామంలో కాంగ్రెస్ పార్టీ హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్రను టిపిసిసి మెంబర్ సున్నం నాగమణి ఆదివారం ప్రారంభించారు. ఈ క్రమంలో గడప గడపకు తిరిగి రాహుల్ గాంధీ సందేశానికి సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఏకకాలంలో రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, పోడుభూములకు హక్కుపత్రాలు, రూ.500లకే గ్యాస్ సిలెండర్, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ.5లక్షలు, ధరణి పోర్టల్ రద్దు ఆరోగ్యశ్రీ పథకానికి రూ.5లక్షలు, రేషన్ దుకాణాల ద్వారా 9రకాల నిత్యావసర సరుకులు, అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు, ఉప్పల రాజశేఖర్, కొప్పుల శ్రీను, ముష్టిన శిరీష, మణికంఠ, రమేష్, వీరభద్రం, తురసం జంపన్న, రామకృష్ణ, అర్జునరావు, ఈశ్వరమ్మ, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి సీతారామరాజు వర్ధంతి సభలు



*అశ్వారావుపేట టౌన్, మే 7 ప్రభాతవార్త:*

ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మండలంలోని కొత్త కావిడగుండ్లలో ఆ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు 99వ వర్ధంతి సభ ఆదివారం



నిర్వహించారు. కంగాల వెంకటేష్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి జి ప్రభాకర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజును 1897 జూలై 4న పశ్చిమగోదావరి జిల్లా పాలకుడు మండలంలోని మొగళ్లు అనే గ్రామంలో వెంకట రామరాజు- సూర్య నారాయణమ్మ అనే దంపతులకు జన్మించాడని అన్నారు. అల్లూరి భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోజ్వల శక్తి అని ఆయన జరిపిన సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్ర్యం వస్తుందని నమ్మి దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడని అన్నారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా అధ్యక్షులు వాసం బుచ్చిరాజు, మండల అధ్యక్షులు బాడిస లక్ష్మణ్, కంగాల భూలక్ష్మి, కొమరం లక్ష్మణరావు, పరమేష్, సత్యం, శ్రీను, లక్ష్మడు, సావిత్రి, వెంకయ్య, జోగారావు, గోపాలరాఉవ, ముత్యాలు పాల్గొన్నారు.

# నేడు మండలంలో విద్యుత్ సరఫరా నిలిపివేత

*అశ్వారావుపేట రూరల్, మే 7 ప్రభాతవార్త:*

నేడు మండలంలోని వినాయకపురం సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ అధికారులు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. వినాయకపురం సబ్ స్టేషన్ 33/11కెవి పరిధిలో మరమ్మత్తులు నిర్వహిస్తున్న నేపధ్యంలో వినాయకపురం, నారాయణపురం గంగారం సబ్ స్టేషన్‌ల పరిధిలో గ్రామాలలో ఉదయం 8 గంటల నుండి మద్యాహ్నం 2గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని కావున ప్రజలు గమనించి సహకరించాలని ఎడిఇ బి వెంకటేశ్వర్లు కోరారు.

# మండలంలో భారీ వర్షం

కారేపల్లి, ప్రభాతవార్త, మే 7

సింగరేణి మండలంలో ఆదివారం మధ్యాహ్న సమయంలో ఉరుములు, మెరుపులు,పిడుగులతో భారీ వర్షం కురిసింది. ఉదయం నుండి ఉక్కపోతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు అకస్మాత్తుగా మధ్యాహ్న సమయంలో ఉరుములు, మెరుపులతో గంటకు పైగా భారీ వర్షం కురిసింది. రహదారి మార్గాల్లో వరద ప్రభావంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకం కలిగింది. పలు ప్రాంతాల్లో చెట్ల కొమ్మలు పడి విద్యుత్ సరఫరాకు అంతరాయం



వాటిల్లింది. కాగా కొన్ని గ్రామాలలో మెట్టపంటగా సాగుచేసిన రైతులు ఆరబోసిన మొక్కజొన్నలు ఈ వర్షానికి తడిసి ముద్ద అయ్యాయి. అకాల వర్షాల ప్రభావంతో మామిడి రైతులు తీవ్ర



ఇబ్బందుల పాలవుతున్నారు గాలి దుమారంతో మామిడి కాయలు రాలిపోయి ఆర్థికంగా నష్టపోతున్నారు.




## జెపిఎస్‌లను భేషరతుగా రెగ్యులర్ చేయాలి



కారేపల్లి, ప్రభాతవార్త, మే 7

రాష్ట్రంలో పనిచేస్తున్న జెపిఎస్‌లను రెగ్యులర్ చేయాలని బిజెపి పార్టీ ఖమ్మం జిల్లా ఇంచార్జి కాట్రావత్ మోహన్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం 10వ రోజుకు చేరుకుంది. కార్యదర్శుల సమ్మెకు బిజెపి నేతలు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీ పంచాయతీ కార్యదర్శులకు సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. వారి ఉద్యమంలో మమేకమై వారి డిమాండ్లు సాధించేంతవరకు పార్టీ అండగా ఉంటుందన్నారు. ప్రధానంగా పంచాయతీ కార్యదర్శులను రెగ్యులైజేషన్ చేయాలని, మృతి చెందిన కుటుంబసభ్యులకు కారుణ్య నియామకం చేపట్టాలని డిమాండ్‌చేసారు. నాలుగు సంవత్సరాల ప్రొబెషీయన్ పీరియడ్‌ను ఇన్‌సర్వీసుగా పరిగణించి రెగ్యులర్‌చేయాలన్నారు అదేవిధంగా ఔట్ సోర్సింగ్ ద్వారా నియాకమం కాబడిన కార్యదర్శులను రెగ్యులరైజేషన్ చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బిజెపి అధికార ప్రతినిధి కల్తీ రాంప్రసాద్, మండల అధికార ప్రతినిధి తురక నారాయణ, యువమోర్చా ప్రధాన కార్యదర్శి అనిల్, భాస్కర్, పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకులు భూక్యా తిలక్ కిషోర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నష్టపరిహారం అందించడంలో ప్రభుత్వం విఫలం: పొంగులేటి

వైరా, మే07,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించడంలో ముఖ్యమంత్రి కెసిఆర్ విఫలమయ్యారని బిజెపి జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్‌రెడ్డి విమర్శించారు. వైరా శాస్త్రనగర్‌లోని శ్రీషిరిడి సాయి మందిరం వార్షికోత్సవం సందర్భంగా బిజెపి జాతీయ నాయకులు తమిళనాడు రాష్ట్రస్థాయి ఇంచార్జి పొంగులేటి సుధాకర్‌రెడినడ సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా షిరిడి సాయి మందిరంలో ఏర్పాటు చేసిన హోమంలో పాల్గొని దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పొంగులేటి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అకాల వర్షానికి పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వడంలో ముఖ్యమంత్రి కెసిఆర్ విఫలమయ్యారని, పంట



నష్టపరిహారం ప్రకటించి నెల రోజులు దాటిన రైతుల అకౌంటులో అవి జమ కాలేదన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.30వేలు పైబలుకు పంట నష్టపరిహారం అందించాలని, ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజలను ఎలా మోసం చేయాలని తాపత్రయం తప్ప అభివృద్ధి చేసే తపన ఎలాంటిది లేదని, షిరిడి సాయిబాబా మంచి బుద్ధిని ప్రసాదించాలని కోరారు. ముఖ్యమంత్రి కెసిఆర్ వచ్చే ఎన్నికల్లో అక్రమ పద్ధతుల్లో గెలిచేందుకు ఇతర పార్టీలతో జత కడుతున్నారని అనానరు. ప్రధాని మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోని ఆదర్శంగా నిలిచాయని అనాననరు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి బలోపేతం కోసం కృషి చేస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి బలోపేతం కోసం కృషి చేస్తామని అన్నారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి పార్టీలో చేరికలు గురించి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉందని, పార్టీలో ఎవరైనా చేరవచ్చని ప్రధానమంత్రి మోడీ తగిన గుర్తింపు ఇస్తారని, నేను కరుడుగట్టిన కాంగ్రేస్‌వాదిని కాని కాంగ్రేస్‌లో క్రమశిక్షణ తప్పడంతో బిజెపికి ఆకర్షితులై పార్టీలో చేరానని ప్రధాని మోడీ నాకు తగిన గుర్తింపు ఇచ్చాని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా శ్యామ్‌సుందర్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంఎల్‌ఏ



కారేపల్లి, ప్రభాతవార్త, మే 7

కారేపల్లి ఎంపిటిసి జడల వసంత, వెంకటేశ్వర్లు కుమారుడు కళ్యాణ్ వివాహానికి ఆదివారం వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములు నాయక్, బిఆర్ఎస్ నేతలు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్,ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల , ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, సర్పంచ్ శ్రీనివాసరావు, ఎంపిపి మాలోతు శకుంతల, ఎంపిటిసి శివరాత్రి పార్వతి అచ్చయ్య, బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు బానోతు పద్మావతి, చీమలపాడు సర్పంచ్ మాలోతు కిషోర్, బానోతు కుమార్,బత్తుల శ్రీనివాసరావు, తోటకూరి రాంబాబు, దేగల ఉపేందర్, ఎస్ఐ పి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## సేవా మార్గంలో నడవాలి: నంబూరి మధు

వైరా, మే07,ప్రభాతవార్త:

సేవ చేయడంలోనే ఆత్మ సంతృప్తి కలుగుతుందని అందరరూ సేవామార్గంలో నడవాలని ఒకరికి సహాయం అందించాలని ఆయన సూచించారు. వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత అల్పాహారం 69వ రోజున ధాత ఊటుకూరు పట్టాభిరామారావు, అనుపమ దంపతులు ఊటుకూరు కృష్ణమూర్తి వర్ధంతి పురస్కరించుకొని ఆదివారం మీల్స్ ఆన్ వీల్స్‌లో భాగంగా వైరా మున్సిపాలిటీ ఆర్టిసి బస్టాండ్ నందు ఉచిత అల్పాహారంను ప్రజలకు విడిజి2 ఎలెక్ట్ నంబూరి మధుసూదనరావు చేతుల మీదుగా అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషి సేవా మార్గంలో నడవడంలోనే మానవజన్మ సార్థకమవుతుందని, ప్రతిఒక్కరూ సమాజంలో తోచిన విధంగడా సేవలుఅందించాలని ఆయన తెలిపారు. ఈ




కార్యక్రమంలో లయన్స్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, రీజనల్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్‌రావు, అబ్బూరి రమేష్, ఎల్‌పిసి చింతలపూడి వెంకటేశ్వరరావు, రాయల కృష్ణారావు, కొల్లా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పువ్వాడ, ఎమ్మెల్యే హరిప్రియ పర్యటనను విజయవంతం చేయండి

కామేపల్లి, మే 7 ప్రభాతవార్త:

కామేపల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్,ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ హరిసింగ్‌నాయక్ సోమవారం పర్యటిస్తారని బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి గుండ్ల రవిబాబు, మీడియా కన్వీనర్ గండమాల చందర్‌రావు ఆదివారం తెలిపారు.ఉదయం 10గంటలకు రాయిగూడెం,10:30కు కొత్తతండా,11గంటలకు గోవింద్రాల,11:30గంటలకు నెమలిపురి, 12గంటలకు పింజరమడుగు, 12:15గంటలకు హరిచంద్రాపురం,1 2:30గంటలకు మద్దిగూడెం,12:45గంటలకు పాతలింగాల స్టేజీలో రోడ్లకు శంకుస్థాపనతో పాటు పిఆర్,ఆర్అండ్‌బి,ఐటిడిఏనిధులతో నిర్మించిన రోడ్లను లాంఛనంగా ప్రారంభిస్తారని తెలిపారు.అదే విధంగా మధ్యాహ్నం 1గంటకు కొత్తలింగాలలో పైలన్‌ను ప్రారంభిస్తారని అన్నారు.తొలుత ఉదయం 9గంటలకు పండితాపురం నుంచి భారీ మోటార్ సైకిళ్ల ర్యాలీతో మండల పర్యటన ప్రారంభమవుతుందని వారు వివరించారు.పార్టీ శ్రేణులు,ప్రజాప్రతినిధులు,గ్రామస్తులు విరివిగా పాల్గొని పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జాయి లూసీ

కామేపల్లి, మే 7 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామ పంచాయితీ సర్పంచ్ జాటోత్ జాయ్‌లూసీ ఆదివారం శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో గుండ్ల వెంకటేశ్వర్లు, జ్యోతిల ఏకైక కుమారుడు గోపిచంద్ వివాహ మహోత్సవానికి హాజరై నూతన దంపతులైన గోపిచంద్ కృత్తికలను ఆశీర్వదించారు.

## అల్లూరి సీతారామరాజు వర్ధంతి వేడుకలు

కామేపల్లి, మే 7 ప్రభాతవార్త:

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 99వ,వర్ధంతిని కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో పీవైఎల్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కోల లక్ష్మీనారాయణ అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ఆదివాసీలు, గిరిజనులు, దేశ ప్రజలు చేస్తున్న స్వాతంత్రోద్యమంలో మన్యం ప్రాంతానికి నాయకత్వం వహించిన మహావీరుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కోలా దర్గయ్య,నాయకులు ఖాసీం,నాగులు,కోటేష్,పాషా తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎంఎల్‌ఏ



కారేపల్లి, ప్రభాతవార్త, మే 7

సింగరేణి మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ గౌస్‌పాషా సోదరుడు షేక మహ్మద్ పాషా, నాజీయాల వివాహానికి ఆదివారం శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్‌నాయకులుఎస్ఐ పి రామారావు, పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలలో మిల్లర్లు, దళారుల దోపిడి





కల్లూరు, మే 7, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని కొనుగోలు కేంద్రాలలో మిల్లర్లు, దళారులు రైతులను దోపిడిచేస్తూ మండల పరిధిలోని 24 కొనుగోలు కేంద్రాలు ఐకెపి మరియు సొసైటిల పరిధిలో కొనుగోలుకేంద్రాలు ప్రారంభించగా కొనుగోలు చేస్తూ వాటి పరిధిలో ప్రైవేట్ ధర తక్కువతో దళారులు ఐదు కేజీలు కటింగ్ పేరుతో మిల్లర్లు ప్రవేశించి కొనుగోలు కేంద్రాల వారు దళారులు మిల్లర్లకు అంతర్గత ఒప్పందంతో ఆంధ్రాకు తరలిస్తున్నట్లు రైతులు అంటున్నారు. ఇదంతా అధికారుల కళ్ళముందే జరుగుతున్నా ఏమీ పట్టించుకోకుండా ఏమీ తెలియకుండా ఉన్నట్లు ఉంటున్నారు. వారు చెప్పిందే వేదం. వారి ఇష్టానుసారంగా దళారులు కొనుగోలు కేంద్రంలోకి ప్రవేశించి వారు చెప్పిన ధరకు ఎంతో కొంత అంటూ తెగేసి అమ్ముకుంటున్నారు. కల్లూరు మండల పరిధిలోని పుల్లయ్య బంజర్, బత్తులపల్లి, కొర్లగూడెం, చెన్నూరు, చిన్నకోరుకొండితదితర కొనుగోలు కేంద్రాలలో ప్రారంభం నుంచి ఇదే తంతు కొనసాగుతూ వస్తుంది. ఇంకను రోడ్లపై గృహాల ముందు కల్లాలలో లక్ష క్వింటాలకు పైగా ఆరబోసి కొనుగోలు చేసి, వారి కోసం రైతులు ఎదురుచూపులు చూస్తూ ఉన్నారు. అకాల వర్షాలతో తడిసి మొలకెత్తి కొనుగోలు చేసేవారు లేక కన్నీరు పెడుతున్నారు. నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు నోరు మెదపటం లేదని చర్చించుకుంటున్నారు. ధర తక్కువ దోపిడీ ఎక్కువ చేస్తూ రైతులను ఇబ్బందులు పెడుతున్నారని చర్చించుకుంటున్నారు.




## యశ్వంత్‌కు అభయా లయన్స్ క్లబ్ సన్మానం





పెనుబల్లి, మే 7, ప్రభాతవార్త

మండల పరిధిలోని పాత కుప్పెనకుంట్ల గ్రామానికి చెందిన వడ్డబోయిన యశ్వంత్‌కుమార్ తెలంగాణ క్రికెట్ టీంలో సెలెక్ట్ అయి తమిళనాడు రెడ్ టెన్నిస్ బాల క్రికెట్ అసోసియేషన్ నిర్వహించిన అండర్-19 ప్లేయర్‌గా, జట్టుకు వైస్ కెప్టెన్‌గా వ్యవహరించి విజయం సాధించాడు. ఈ సందర్భంగా యశ్వంత్‌కుమార్‌ను అభయా లయన్స్ క్లబ్ చైల్డ్ ఎడ్యుకేషన్ చైర్మన్ చలమాల నరసింహారావు, అన్నపురెడ్డి సుంకయ్య, వర్దెబోయిన నాగేశ్వరరావు, గ్రామ సర్పంచ్ మామిడి మైసయ్య, గ్రామస్థులు తదితరులు యశ్వంత్‌ను అభినందించారు. భవిష్యత్తులో క్రికెట్ క్రీడలో మంచిగా రాణించి, ఉన్నత పదవులకు చేరుకుని, మన దేశ ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో తీసుకెళ్ళేందుకు యశ్వంత్ కృషిచేయాలని ఆకాంక్షించారు.

## క్రికెట్ క్రీడాకారిణికి ఘన సన్మానం





కల్లూరు, మే 7, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని కొర్లగూడెం గ్రామానికి చెందిన చాట్ల మమత అంతర్జాతీయ క్రీడాకారునికి గ్రామస్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదగటం పట్ల గ్రామంలోని విశ్రాంత ఉద్యోగులు, కార్మికులు, గ్రామస్థుల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా పాల్గొన్న సర్పంచ్ బైరెడ్డి నరసింహారెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయికి ఎదగటం పట్ల సంతోషంగా ఉందన్నారు. తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి గుర్తింపునిచ్చిందని, ఇంకా ఉన్నతస్థాయికి ఎదగాలని కోరుతూ ఘనంగా సన్మానించి, ఆర్ధిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అనంత్‌రెడ్డి, శ్యామ్‌సుందర్‌రెడ్డి, రంగారెడ్డి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ మేడే ఉత్సవాల్లో కార్మిక నాయకులు

మామునూర్ ప్రభాతవార్త మే 07:

జనగామ జిల్లాలో నిర్వహించిన బిఎస్ఆర్‌కెవిఎస్ మేడే ఉత్సవాలకు వరంగల్, హన్మకొండ జిల్లా కార్మికులు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నామని తెలిపారు. ఈ వేడుకలకు ముఖ్య అతిదిగా బిఎస్ఆర్‌కెవిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కామల్ల ఐలన్న పాల్గొని కార్మికుల ఐక్యత సంఘం నియమాలు సంఘ బలోపేతానికి చేయాల్సిన పనితీనేపై వివరించారని తెలిపారు. జిల్లాలో మండలాల్లో కమిటి సభ్యులను పెంచి వచ్చేనెలలో జరిగే కార్మిక రాష్ట్ర మహాసభలకు సిద్ధం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పంకెర్ల కుమార స్వామి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి వేములకొండ సంపత్, వరంగల్ జిల్లా అధ్యక్షులు చిలువేరు రాజేందర్, హన్యకొండ ఉపాధ్యాక్షులు పూసల సంపత్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అజీమొద్దీన్, జిల్లా ప్రచార కార్యదర్శి పెరిపోతుల బిక్షపతి, దేవరుప్పుల బిక్షపతి, యాదగిరి, బుగులయ్య, డివిజన్ అధ్యక్షులు గొల్లెన నరేందర్, బిఎస్ఆర్‌కెవిఎస్ నెక్కొండ మండల అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్, మంద సురేశ్, ఎండి జమాయిల్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రియాంక గాంధీ సభను జయప్రదం చేయండి

తిరుమలగిరి 07 ప్రభాతవార్త

హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో నిర్వహిస్తునంన నిరుద్యోగ నిరసన ర్యాలీ సభను విజయవంతం చేయాలని తిరుమలగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.నరేష్ అన్నారు. ఏఐసిసి ప్రధాన కార్యదర్శి హాజరవుతున్న సభకు తిరుమలగిరి మండలం నుండి అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు. ఆదివారం నాడు ఆయన

## ఘనంగా అల్లూరి సీతారామరాజు వర్ధంతి వేడుకలు



తల్లాడ, మే 7, ప్రభాతవార్త

మండల పరిధిలోని కేశవాపురం గ్రామంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు 99వ వర్ధంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు ఎస్‌కె. లాల్‌మియా మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా నిరంతరం పోరాటం చేసిన వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పెర నతానేలు, కుమారి, వెంకటి, అనిల్, సాకేత్, సంగీత, యేసు, సలోమి, రాజేష్ పాల్గొన్నారు.

## దివ్యాంగులకు కృత్రిమ పాదాలు అందజేత



తల్లాడ, మే 7, ప్రభాతవార్త

చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో వంద మంది దివ్యాంగులకు చెన్నై నగరంలో సంగీత దర్శకుడు శివమణి చేతుల మీదుగా జైపూర్ కృత్రిమ పాదాలను అందజేశారు. ఖమ్మం జిల్లా కేంద్రంగా నడుస్తున్న చేతన ఫౌండేషన్ కృత్రిమ పాదాలను అందించినందుకు ఆనంద్ మరుధర్ కేసరి మధుకర్ జైన్ మెమోరియల్ ట్రస్టు సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వెనగళ్ళ వెంకటేశ్వరరావు, పసుమర్తి రంగారావు, ముత్తినేని సురేష్, మాదినేనినరసింహారావు, సత్తులాల్, నవీన్, రషీద్ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పొంగులేటి

తల్లాడ, మే 7, ప్రభాతవార్త



మండలంలో మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. మల్లారం, అంజనాపురం గ్రామాలలో నూతన జంటలను ఆశీర్వదించి, జ్ఞాపికలను అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపిశెట్టి వెంకటేశ్వర్లు, తూము వెంకట నారా యణ, నారపోగు వెంకట్, ఎర్రి నరసింహారావు, తుమ్మలపల్లి రమేష్, షేక్ యాకుబ్‌పాషా, బి. శ్రీనివాసరావు, తోట మురళి పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మీ చెక్కులు అందజేత



ఆలేరు, మే 7, ప్రభాతవార్త:

ఆలేరు మున్సిపల్ పరిధిలో 6వ వార్డు బహదూర్ పేటలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అద్యక్షులు పుట్ట మల్లేష్, వార్డు కౌన్సిలర్ రాయపురం నర్సింహులు ఆధ్వర్యంలో ఖమ్మంపల్లి లక్ష్మీ, ముద్దపాక విజయ, రాయపురం పూలమ్మ తదితరులు లబ్దిదారులకు ఆదివారం రోజున కళ్యాణ లక్ష్మీ చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అద్యక్షులు వస్పరి బాలయ్య, ఆర్ఎస్ఎస్ కన్వీనర్ కుళ్ల వెంకటేశ్, వస్పరి మల్లేశం, శివకుమార్, యూత్ అద్యక్షులు పల్లె మహేష్, సంగి నాగరాజు, కుళ్ల శ్రీనివాస్, వస్పరి నర్సయ్య, స్వామి, దొంతుల రాములు, సుధాకర్, సతీష్, నరేష్, ఎండీ ఫయాజ్, పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, పల్లె బుబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ ఇద్రిస్ అలీకి ఘనంగా సన్మానం



ఆలేరు, మే 7, ప్రభాతవార్త:

ఆలేరు మున్సిపల్ పరిధిలోని చక్కటి విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ ఇద్రిస్ అలీ బదిలీపై వెళ్తున్న క్రమంలో ఆదివారం రోజున బీఆర్ఎస్ పార్టీ పట్టణ అద్యక్షులు పుట్ట మల్లేష్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఘనంగా శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మొరిగాడి వెంకటేష్, దాసి సంతోస్, చింతకింది మురళి, సారాబ్ సంతోష్, రమణారెడ్డి, అంజన్‌కుమార్, యూత్ అద్యక్షులు పూల శ్రవణ్, జెల్లీ నర్సింహులు, ఎస్‌కే మహమ్మద్, పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, పాశికంటి శ్రీనివాస్, ఎండీ ఫయాజ్, ముదిగొండ శ్రీకాంత్, బింగి సంతోష్, ప్రశాంత్ పాల్గొన్నారు.

## లచ్చయ్య మృతి పార్టీకి తీరనిలోటు

పెన్‌పహాడ్, మే 7, ప్రభాతవార్త:

మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నక్క లచ్చయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను ఆదివారం రాష్ట్ర ఉన్నత విద్యమండలి సబ్యులు, రాజకీయ విశ్లేషకులు ఒంటెద్దు నర్సింహారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లచ్చయ్య లేని లోటు కుటుంబానికి తీరని లోటన్నారు. కుటుంబానికి ప్రగాడ సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు దొంగరి యుగందర్, గ్రామ సర్పంచ్ దనియాకుల కోటమ్మ, సత్యనారాయణ, రాచూరి ప్రతాప్, కాసరాబాద ఎంపీటీసీ నాగమ్మ సైదులు, అనంతారం మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రవియాదవ్ పాల్గొన్నారు.

# నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

### జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : ఈనెల 8న (సోమవారం) ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటల నష్టం, ధాన్యం, మక్కల కొనుగోలు కేంద్రాల నిర్వహణ నిమిత్తం జిల్లా అధికారులను మండలాలకు ప్రత్యేక అధికారులుగా నియమించి పంటలు, ఆస్తి, పశువుల ప్రాణనష్టం అంచనా వేయడానికి సర్వే నిర్వహించడంకోసం అధికారులను నియమించబడిన నేపథ్యంలో ఈనెల 8న(సోమవారం) జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రజలందరూ గమనించి సోమవారం కలెక్టర్ కార్యాలయంకు రావద్దని విజ్ఞప్తి చేశారు.

## కేంద్ర ప్రభుత్వాన్ని పారద్రోలి దేశాన్ని కాపాడుకుందాం

### సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సుధాకర్‌రెడ్డి



మరిపెడ, మే7, ప్రభాతవార్త

భారతదేశ రాజ్యాంగ మూల సూత్రాలకు విఘాతం కలిగిస్తున్న ప్రధాని నరేంద్రమోడి పరిపాలనను అంతమొందించి దేశాన్ని కాపాడేసమయం ఆసన్నమైందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం మున్సిపాలిటి కేంద్రంలోని సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు బిజెపి హటావో.. దేశ్‌కో బచావో.. కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రం నిత్యవసర సరకుల ధరలు విపరీతంగా పెంచి సామాన్యుడికి అందని ద్రాక్షలా మిగిల్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సంపదను అంబాని, అదానిలకు దోచిపెడుతున్నాడని, సమైక్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ కొట్లాది రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగానికి పాల్పడుతూ మోడీ గీతలు చెల్లిపోయే రోజులు దగ్గరపడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి.శ్రీనివాస్‌గౌడ్, ఎం.బాలకృష్ణ, పి.వెంకన్న, సిహెచ్ రవి తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల అభివృద్ధికి ముఖ్యమంత్రి పెద్దపీట : ఎంపి కవిత



నెల్లికుదురు, మే 7, ప్రభాతవార్త

తెలంగాణలో దేవాలయాల అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని మహబూబాద్ ఎంపి మాలోతు కవిత అన్నారు. ఆదివారం మండలంలోని నర్సింహులగూడెం గ్రామ శివారు కోరగుట్టపై స్వయంభూవుగా వెలిసిన శ్రీలక్ష్మీనర్సింహాస్వామి కళ్యాణంను దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపి కవిత కళ్యాణ కార్యక్రమంలో పాల్గొని వేదపండితులు అందించే భగవంతుని ఆశీర్వాదాలు, తీర్థప్రసాదాలను స్వీకరించారు.అనంతరం కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎల్లారి ఉప్పలయ్య,ఎంపిటీసీ వేశాల క్రిష్టయ్య,పిఏసిఎస్ డైరెక్టర్ తండ నర్సయ్య, దేవస్థాన చైర్మెన్ మద్దినేని శ్రీను, వైస్ చైర్మెన్ నరేష్, అనీల్, గొడుగు రామకృష్ణ,గుట్టయ్య పాల్గొన్నారు.

## లీలాప్రసాదును పరామర్శించిన ఎంపి నామా



నేలకొండపల్లి, మే 7 ప్రభాతవార్త:

ఇటీవల అనారోగ్యంకు గురై శస్త్రచికిత్స చేయించుకుని మండ్రాజుపల్లిలోని స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదును ఆదివారం బిఆర్ఎస్ లోక్‌సభాపక్ష నాయకుడు, ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు నామా నాగేశ్వరరావు పరామర్శించారు. నెల్లూరి లీలాప్రసాదు ఆరోగ్యం గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం, ఇటీవల మృతి చెందిన మండ్రాజుపల్లికొత్తూరుకు చెందిన వజ్జ వెంకటరామారావు ఇంటికి ఆయన వెళ్ళి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడు వజ్జ వెంకటరామారావు చిత్రపటంకు ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, డిసిఎంఎస్ డైరక్టర్, పైనంపల్లి పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, రైతుబంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, మండ్రాజుపల్లి గ్రామ సర్పంచ్ నెల్లూరి అనురాధ, రాజేశ్వరపురం గ్రామ సర్పంచ్ దండా పుల్లయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సూరపనేని రామకృష్ణ, నాయకులు వజ్జ శ్రీనివాసరావు, మంకెన వెంకటేశ్వర్రావు, నంబూరి సత్యనారాయణ, తలశిల గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## కోటమైసమ్మ దేవాలయం నిర్మాణానికి రూ.5లక్షల విరాళం



కామేపల్లి, మే 7 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం కొత్తలింగాల కోట మైసమ్మ దేవాలయం పున:నిర్మాణానికి మద్దిగూడెం గ్రామానికి చెందిన హైదరాబాద్ డిఎన్‌సీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ మేనేజింగ్ డైరెక్టర్,చైర్మన్ దిరిశాల నరేష్ చౌదరి రూ.5లక్షలను విరాళంగా ఆదివారం అందజేశారు.విరాళంను అందించిన నరేష్,వారి కుటుంబ సభ్యులను ఆలయ కమిటీ చైర్మన్ మల్లెంపాటి శ్రీనివాసరావు,సభ్యులు,భక్తులు,గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు శాలువా కప్పి ఘనంగా సత్కరించివారి దాతృత్వాన్ని కొనియాడారు. మరికొంతమంది దాతలు కూడా విరాళాలు అందజేసి దేవాలయం నిర్మాణానికి తమ వంతు సహకారాన్ని అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు రాంరెడ్డి గోపాల్‌రెడ్డి,ఎంపిటిసి రాంరెడ్డి జగన్నాధరెడ్డి,సొసైటి చైర్మెన్లు ధనియాకుల హనుమంతరావు,తీర్థాల చిదంబరరావు,ఉపసర్పంచ్ రాయల చిన్న వెంకటేశ్వర్లు, వడియాల కృష్ణారెడ్డి, ఉప్పలపాటి శ్రీనివాసరావు, గింజలను నర్సింహారెడ్డి, దిరిశాల ఎల్లయ్య,మాలోత్ బావుసింగ్,దేవేంద్ర కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి

కామేపల్లి, మే 7 ప్రభాతవార్త:

ఆదివాసీ చట్టాలను ప్రభుత్వం పటిష్టంగా అమలు చేయాలని ఆదివాసీ నాయకపోడు సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పసల బుచ్చయ్య డిమాండ్ చేశారు.రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తే సహించమని హెచ్చరించారు. పింజరమడుగు గ్రామంలోఆదివారం నిర్వహించిన ఆదివాసీ నాయకపోడు సేవా సంఘం సమావేశంల ప్రసంగించారు.ఆదివాసీలకు రక్షణగా ఉన్న చట్టాలను ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని,వారికి దక్కాల్సిన సంక్షేమ ఫలాలు పక్కదారి పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇటీవల తెలంగాణ ప్రభుత్వం 11 ఇతర కులాలను ఎస్టీ జాబితాలో చేర్చాలని చేసిన అసెంబ్లీ తీర్మానాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఆదివాసీ సాంప్రదాయ పండుగలు, జాతరల నిర్వహణకు ఐటీడీఏ ద్వారా నిధులు కేటాయించాలని కోరారు.వెనుకబడిన గిరిజన ఆదివాసీ నాయకపోడుల గ్రామాలను గుర్తించి ప్రత్యేక నిధులు కేటాయించి మౌలిక వసతులు కల్పించాలని అన్నారు.అనంతరం సంఘ మండల నూతన కమిటీని ఏర్పాటు చేశారు.అధ్యక్షులుగా వేపకుంట్ల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా బొడ్డు సతీష్‌తోపాటు కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో రాష్ట్రకమిటీ నాయకులు సంగం నాగేశ్వరరావు, దబ్బా రామారావు, బోగి వీరస్వామి, సంగం నాగరాజు, రావుల శ్రీనివాసరావు, జిల్లా నాయకులు రాస శ్రీను, కిన్నెర రామచంద్రయ్య, సంగం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కందాళ



నేలకొండపల్లి, మే 7 ప్రభాతవార్త:

నేలకొండపల్లి గ్రామంకు చెందిన సోడెపొంగు వెంకటేశ్వర్లు కుమారుడి వివాహ వేడుకకు ఆదివారం పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి హజరై నూతన వధూవరులు శ్రీకాంత్, శ్రీలక్ష్మీలను ఆశీర్వదించారు. అలాగే, శ్రీసీతారామ ఫంక్షన్‌హాల్ నందు తాటికొండ నారాయణరావు కుమార్తె వివాహ వేడుకకు ఆయన హజరై నూతన వధూవరులు భవాని, ప్రశాంత్‌లను ఆశీర్వదించారు. అనంతరం, పైనంపల్లి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న మారగాని వీరబాబు, పిడమర్తి అఖిల్‌లను పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, పైనంపల్లి, నేలకొండపల్లి, పిఏసిఎస్ చైర్మన్‌లు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, మండల బిఆర్ఎస్ కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవేటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జా శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, కొండా కనకప్రసాదు, కందరబోయిన భానుప్రసాదు, పిన్నబోయిన కోటేశ్వరరావు, సామాల కోటేశ్వరరావు, మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

## ఏ పంచాయతీ కార్యదర్శుల నిరవధిక దీక్షలు



నేలకొండపల్లి, మే 7 ప్రభాతవార్త:

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ కార్యదర్శుల మండల కమిటీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు నేలకొండపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు చేపట్టిన నిరవధిక సమ్మె దీక్షలు ఆదివారం నాటికి పదవ రోజుకు చేరాయి. ఈ నిరవధిక సమ్మె దీక్షలకు కోనాయిగూడెం సర్పంచ్ పెంటమళ్ళ పుల్లమ్మ తన మద్దతును, సంఘీభావంను తెలిపారు. జేపిఎస్‌లను క్రమబద్దీకరించాలని, ఓపిఎస్‌లను జేపిఎస్‌లుగా మార్చి క్రమబద్ధీకరణ చేయాలని, గ్రామ పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శులు డిమాండ్ చేసారు. తమ సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు నిరసన సమ్మె దీక్షలను కొనసాగిస్తామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు బైరం దినేష్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు ప్రసాద్, మహేష్, ఎస్.కె.ఇబ్రహీం, రజిత, సత్యనారాయణ, రామారావు, వీరబాబు, నాగరాజు, గోపిక, నాగేశ్వరరావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## యువగర్జన సభను విజయవంతం చేయాలి

ఖిలావరంగల్, మే7, ప్రభాతవార్త

నేడు హైద్రాబాద్‌లో జరిగే నిరుద్యోగ యువగర్జన సభను విజయవంతం చేయాలని వరంగల్ జిల్లా కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి బెదద వీరన్న కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో 30లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారని, బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులతో ఆటలాడుతుందని విమర్శించారు. ఒక్క కేసీఆర్ కుటుంబానికి ఉద్యోగాలు వచ్చాయని ఎద్దేవా చేశారు. ఈ యువగర్జనకు ప్రియాంకగాంధీ వస్తున్నారని పెద్ద ఎత్తున యువకులు, నిరుద్యోగులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అచ్చ సంపత్, ఎసి రెడ్డి ప్రభాకర్, రఘు, అంకతి జ్యోతిబస్, ఐలయ్య, నరేష్, రాజేష్, కిరణ్, వెంకన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

# హడలెత్తిస్తున్న డెంగ్యూ జ్వరాలు

**-చిన్ననల్లబెల్లి గ్రామంలో రోజురోజుకు పెరుగుతున్న జ్వరం కేసులు**

**-ప్రైవేటు ఆసుపత్రిలో వేలాది రూపాయలు వదిలించుకుంటున్న రోగులు**




**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలం చిన్ననల్లబెల్లి గ్రామంలో డెంగ్యూ జ్వరాలు హడలెత్తిస్తున్నాయి. గ్రామంలో రోజురోజుకు జ్వరం కేసులు పెరుగుతుండడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇటీవల చిన్ననల్లబెల్లి గ్రామానికి చెందిన కొంతమంది డెంగ్యూజ్వరం భారిన పడి ప్రాణాపాయ స్థితి నుండి బయట పడి ప్రైవేటు ఆసుపత్రిని ఆశ్రయించి వేలాది రూపాయలు వదిలించుకుంటున్నారు. పర్ణశాల పీహెచ్‌సీ పరిధిలో ఉన్న చిన్ననల్లబెల్లి గ్రామంలో ఇటీవల డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ భద్రాచలంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన బొక్క హైమావతి ఇటీవల జ్వరం తగ్గడంతో ఇంటికి చేరుకుంది. అలాగే ఇందిరా కాలనీకి చెందిన రాంబాబు మేస్త్రీకి జ్వరం సోకడంతో భద్రాచలంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో పరీక్షలు నిర్వహించగా డెంగ్యూ జ్వరం అని తేలింది. అతను కూడా చికిత్స పొందుతున్నాడు. అలాగే చిన్ననల్లబెల్లి గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన బి.వెంకన్న, వెంకమ్మ సతీష్‌లకు జ్వరాలు సోకడంతో వారు కూడా భద్రాచలంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారికి కూడా డెంగ్యూ జ్వరం సోకినట్లు వైద్యులు చెప్పారని కుటుంబసభ్యులు ప్రభాతవార్తకు తెలిపారు. ఉప్పు సురేష్ అనే వ్యక్తికి జ్వర తీవ్రత ఎక్కువగా ఉండి డెంగ్యూ జ్వరంగా నిర్ధారణ అవ్వడంతో అతని ఆరోగ్య పరిస్థితి విషమించడంతో విజయవాడలోకి ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. అదే గ్రామానికి చెందిన గుండు తులసీదర్, ఉమా మహేశ్వరి, నాగ సంతోషి జ్వరాల భారిన పడ్డారు. చిన్ననల్లబెల్లి గ్రామంలో అంతకు అంతకు పెరుగుతున్న జ్వరం కేసుల పట్ల ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. డెంగ్యూ జ్వరాలు సోకడానికి కారణాలు ఏమై ఉంటుందా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇటీవల గ్రామపంచాయతీ కార్యదర్శులు సమ్మెలో ఉండడంతో పంచాయతీ పరిధిలోని పారిశుధ్య పనులు కూడా అంతంత మాత్రమే జరుగుతున్నాయి. వర్షాకాలం రాకముందే డెంగ్యూ జ్వరాలతో ప్రజలు హడలెత్తిపోతున్నారు. జ్వరం సోకిన వ్యక్తులు వేలాది రూపాయలు ఆసుపత్రులకు ఖర్చు పెట్టి ఆర్థికంగా నష్టపోతున్నారు.

**-వైద్యఆరోగ్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి**

చిన్ననల్లబెల్లి గ్రామంలో రోజురోజుకు పెరుగుతున్న జ్వరం కేసులను అదుపులోకి తీసుకువచ్చేలా వైద్యఆరోగ్యశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రాథమిక దశలోనే జ్వర పీడితులను గుర్తించి తగిన వైద్యచికిత్సలు నిర్వహించేలా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టేలా వారు కోరుతున్నారు.




## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ

**-116 మందికి గాను రూ.42.69లక్షలు**

**-నేటి వరకు 4,839 మందికి గాను రూ.20.70కోట్లు**

**ఖమ్మంకార్పొరేషన్, ప్రభాతవార్త :**

వివిధ అనారోగ్య కారణాలతో చికిత్స అనంతరం సీఎంఆర్ఎఫ్‌కు ధరఖాస్తు చేసుకున్న వారికి మంజూరైన చెక్కులను ఆదివారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ వీడీవోస్ కాలనీలోని తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఖమ్మం నియోజకవర్గం నుండి ధరఖాస్తు చేసుకున్న 116 మందికి మంజూరైన చెక్కులను మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ స్వయంగా పంపిణీ చేశారు. 116 మందికి గాను రూ.42.69లక్షల విలువైన చెక్కులను అందజేశారు. నేటి వరకు 4,839 మందికి గాను రూ.20,70 కోట్ల విలువైన చెక్కులను అందజేయడం సంతోషంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. కష్టాల్లో ఉన్న వారికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద మనస్సుతో ఇంత పెద్ద మొత్తంలో నగదును అందిస్తూ వారికుటుంబాలను ఆదుకున్నారని అన్నారు.

## ప్రభుత్వ డ్రైవర్‌ల సంఘ సభ్యత్వాలను ఆగష్టు 31 తేదీలో చెల్లించాలి

**ఖమ్మంకార్పొరేషన్, ప్రభాతవార్త :**



తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం సంఘ భవనంలో ఈ సమావేశానికి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఎండి అబ్దుల్ హకీమ్, జిల్లా ముఖ్యఅతిథులుగా అధ్యక్షులు, సలహాదారులు కే.కోటేశ్వరరావు, హౌస్ బిల్డింగ్ సొసైటీ చైర్మన్ ఎండి.సలీం, గౌరవ అధ్యక్షులు మామిడి బాబురావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. 2023-24 సభ్యత్వాలు కట్టవలసిందిగా ఆగస్టు 31 తేదీలలో కట్టవలసిందిగా సభ ఆమోదించింది. అధ్యక్షులు ఎండి.అబ్దుల్ హకీమ్ హజ్ యాత్రకు వెళ్తున్న సందర్భంగా ఇంచార్జీ అసోసియేట్ అధ్యక్షులు బి.రామారావు గౌడ్ అధ్యక్ష బాధ్యతలు అప్పజెప్పడం జరిగిందని తెలియజేశారు. ఈ సమావేశంలో హౌస్ బిల్డింగ్ సొసైటీ చైర్మన్ ఎండి.సలీం త్వరలోనే ఇండ్ల ప్లాట్లు ఇప్పిస్తారని సభాముఖంగా తెలిపారు. ఈ సమావేశంలో సంఘాన్ని అవమానించి వ్యతిరేక కార్యకలాపాలు చేసిన సభ్యులకి సంఘం సభ్యత్వం ఇవ్వకూడదని అధ్యక్షులు ప్రతిపాదించారు. ఈ సమావేశంలో సంఘం అధ్యక్షులు ఎండి.అబ్దుల్‌హకీమ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి వేణుగోపాల్, ముఖ్య సలహాదారులు కే.కోటేశ్వరావు, హౌస్ బిల్డింగ్ సొసైటీ చైర్మన్ ఎండి.సలీం, అసోసియేట్ అధ్యక్షులు బి.రామారావు గౌడ్, జిల్లా ముఖ్య సలహాదారులు మామిడి బాబురావు, వైస్ ప్రెసిడెంట్‌గా వైస్ ప్రెసిడెంట్ వీరారెడ్డి, గౌరవ అధ్యకులు కే.వెంకటేశ్వర్‌రావు, అధ్యకుడు జి.నాగరాజు, జిల్లా కోశాధికారి ఎస్.వి.ప్రసాద్, భద్రాద్రికొత్తగూడెం జిల్లా కన్వీనర్ వనామ శ్రీనివాసరావు, కో కన్వీనర్ కే.రాఘవులు, వి.నాగరాజు, టౌన్ అధ్యక్షులు ఎల్.గంగన్న ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

## డిమాండ్ ఉన్న పంటల సాగు చేపట్టేందుకు ఆంధ్రాకు అధ్యయన బృందం

**- జిల్లా కలెక్టర్ అనుదీప్**

**కొత్తగూడెం, మే 7 - ప్రభాతవార్త:**



మార్కెట్‌లో డిమాండ్‌లో ఉన్న పంటల సాగు చేపట్టేందుకు పంటలు అధ్యయనం చేసేందుకు జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు, జిల్లా ఉద్యాన అధికారి మరియన్నల ఆధ్వర్యంలో వ్యవసాయ, ఉద్యాన అధికారుల బృందం ఈ నెల 8 నుంచి 11వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యటించనుందని కలెక్టర్ అనుదీప్ తెలిపారు. ఆంధ్రాలోని అల్లూరి సీతారామరాజు, చింతపల్లి, జీకేవీధి, లంబ సింఘి, జి మాడుగుల, పాడేరు, హుకుం పేట, అరకు తదితర ప్రాంతాల్లో సాగులో ఉన్న పలు రకాల చిరు ధాన్యాలు, ఆపిల్, మిర్యాలు, కాఫీ, అనాస, యాలుక, స్ట్రాబెర్రీ, దాల్చిన చక్క, కర్పూరం, కోల్ క్రాప్స్ తదితర పంట తోటలతో పాటు ప్రాంతీయ పరిశోధన కేంద్రాలను, అభ్యు దయ రైతు క్షేత్రాలను, రైతుభరోసా కేంద్రాలు మొదల గునవి సందర్శించను న్నట్లు తెలిపారు. జిలాలోని ఆయిల్‌ఫామ్ పంటలో అంతర పంటలు సాగు చేపట్టేందుకు, సంప్రదాయ పంటల నుంచి డిమాండ్ ఉన్న పంటలు సాగు చేపట్టేందుకు తదితర అంశాలపై సదరు అధికారుల బృందం అధ్యయనం చేయనున్నట్లు చెప్పారు.

## తలసేమియాపై ప్రజల్లో అవగాహన రావాలి

**-ప్రముఖ పిడియాట్రిక్ ఆంకాలజిస్ట్ వైద్యులు మోహన్‌రెడ్డి**

**-సంకల్ప సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ తలసేమియా దినోత్సవం**



**ఖమ్మం ప్రభాతవార్త:**

తలసేమియా వ్యాధిని నివారించాలంటే బోన్ మ్యారో వైద్య చికిత్స ఒక్కటే మార్గమని, హెచ్ఎల్‌ఏ 10/10 మ్యాచ్ అయిన వారికి మాత్రమే ఇప్పటి వరకు ఈ చికిత్స చేశామని, భవిష్యత్‌లో ఆఫ్ మ్యాచ్ అయినా బోన్ మ్యారో ఆపరేషన్లు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు ప్రముఖ పిడియాట్రిక్ వైద్యులు, బోన్ మ్యారో శస్త్ర చికిత్స నిపుణులు మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఖమ్మం నగరంలో వైరా రోడ్డులో గల ఓ హోటల్‌లో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ తలసేమియా దినోత్సవం నిర్వహించారు. సంస్థ అధ్యక్షుడు డాక్టర్ రాజేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డాక్టర్ మోహన్‌రెడ్డి పాల్గొని, మాట్లాడుతూ.. పది సంవత్సరాల క్రితం తలసేమియా వ్యాధి గురించి ప్రజలకు పెద్దగా తెలియదని, ఆ వ్యాధిని గుర్తించి ఖమ్మంలో వ్యాధిబారినపడిన చిన్నారులకు సేవలందిస్తున్న సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థకు అభినందనలన్నారు. తాను వైద్య విద్యలో పీజీ చదువుకునే సమయంలో నాగ్‌పూర్‌లో తలసేమియా కేసులు ఎక్కువగా చూసానని, ఈ వ్యాధిని నిర్మూలించేందుకు బెంగుళూర్‌కు చెందిన సంకల్ప్ ఇండియా సంస్థతో కలిసి పని చేస్తున్నట్లు తెలిపారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఆరుగురు చిన్నారులకు బోన్ మ్యారో ఆపరేషన్లు చేశామని, నలుగురు చిన్నారులకు ఈ ఆపరేషన్ విజయవంతం అయిందన్నారు. త్వరలోనే హెచ్ఎల్‌ఏ ఆఫ్ మ్యాచ్ అయిన వారికి బోన్ మ్యారో ఆపరేషన్లు చేస్తామన్నారు. సంస్థ అధ్యక్షుడు డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ.. 13 సంవత్సరాల నుండి తలసేమియా చిన్నారులకు తమ సంస్థ అనేక సేవలందిస్తుందన్నారు. సంకల్ప్ ఇండియా సంస్థ ముందుకు రావడంతో బోన్ మ్యారో ఆపరేషన్లు చేయించి తాము మరో విజయం సాధించామన్నారు. భవిష్యత్‌లో వ్యాధి నిర్మూలన కోసం విస్తృత ప్రచారాలు చేయనున్నట్లు తెలిపారు. సంస్థ ఆధ్వర్యంలో చిన్నారులను కాపాడుకుంటూనే వ్యాధిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. చిన్నారులను కాపాడేందుకు తమకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం దాతలను వేదికపై సత్కరించారు. చిన్నారులు నృత్యాలుచేసి అందరిని ఆకట్టుకున్నారు. ఇక సంకల్ప్ ఇండియా సంస్థ ద్వారా ఈ కార్యక్రమంలో పలువురు చిన్నారుల కుటుంబాలకు హెచ్ఎల్‌ఏ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో సంకల్ప్ ఇండియా సంస్థ బాధ్యులు డాక్టర్ అబిజిత్, ప్రముఖ వైద్యులు గిరిసింహారావు, డాక్టర్ డి.నారాయణమూర్తి, ఆరోగ్య శ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ గోపి, ఆరోగ్య శ్రీ మేనేజర్ శ్రీనివాస్, పారా ఉదయ్, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు పి.చంద్రలీల, ఉపాధ్యక్షురాలు పి.పావని, కోశాధికారి పి.రవిచందర్, పి.ఉదయ్‌భాస్కర్, పి.అనిత, పి.వంశీకిరీటి, పి.ప్రియ పాల్గొన్నారు.